Rps. N H. 45 Estd. 1921
GOLKONDA PATRIKA HYDERABAD

సంపుటి: 8 సంచిక: 299
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: గురువారం
29—9—1955

తెలంగాణ జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

29-9-55

రాజకీయబాధితులకు సాయం

హైదరాబాద్, సెప్టెం 28

రాష్ట్రంలోని రాజకీయ బాధితులకు యూనుల అలాటీ చేయడం లేక ఇతర విధమైన సహాయాన్ని ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారు శాసనసభకు తెలిపారు. ప్రస్తుతం రాజకీయ బాధితులకు ఎట్టి సహాయం అవసరం లేదని మూదించారు వీరు. (యు- పి- ఐ)

త్వరితంగా రాష్ట్రాల పునర్నిర్మాణసంఘ సిఫారసుల అమలు

ప్రభుత్వం వీని అమలుకై జనరల్ ఎన్నికల ఆపబోదని నెహ్రూ వివరణ



న్యూఢిల్లీ, సెప్టెం 28

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసుల కారణంగా ప్రభుత్వం జనరల్ ఎన్నికల వాయిదా వేయదలవదని, ఈసంఘ నివేదికవల్ల రెండవ పంచవర్ష ప్రణాళిక అలాటా మెంట్లలో ఎట్టిభిన్నతలు రాబోవని ప్రధాని నెహ్రూ నేడు పేర్కొన్నారు.

నేటి ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ భారత ప్రధాని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసులపై ప్రభుత్వం ఒకనిర్ణయానికి వచ్చి వీలయినంత త్వరలో వాటిని అమలు పరచ దలుస్తున్నదని స్పష్టం చేశారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ నివేదిక ప్రచురణలో ఎట్టి ఆలస్యం జరుగబోదని అయితే ఎన్నికలు ఇది ప్రచురింప జడగలదో కాదు చెప్పలేమని ఇంకా ప్రభుత్వానికి ఈ నివేదిక అందలేదని అన్నారు వీరు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సభ్యుల కాయ ఇన్షూరెన్స్ చేస్తున్నట్టు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తల ఖండిస్తూ ప్రధాని నెహ్రూ ఆ నివేదిక విధంగా ఉండబోతుందో కాయ ఎరుగనని ఈవిషయమై కాయ సంఘ సభ్యులతో చర్చింపవలసిన తక్షణ్య పరిస్థితి (అంతంగూర్చి చర్చించుటకు ఈసంఘం తమకు కలువగోరగా ఆవిషయం మాత్రం చర్చించానని తెలిపారు.

నేటి పత్రికా సమావేశంలో ప్రధాని ఎక్కువభాగం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సూత్రాలను గూర్చి మాట్లాడినారు. ఇది సవరింపులకు వీలయినదని వార్షిక ప్రణాళికలపరి! పేటు సవరించుకొనవచ్చునని సూచించారు. విదేశీ నామ్ పరిస్థితి తూర్పు జర్మనీ పరిగణనలనుగూర్చి సూచా ఈ పత్రికా సమావేశంలో ప్రస్తావించారు నెహ్రూ.

గోవా పనుగూర్చి ముక్తసరిగా మాట్లాడుతూ భారత ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ఈ సమస్య విషయమై ఎవరూ వ్యవహరించుటకు అనుమతింపజడదు అని అన్నారు. గోవా లేక పోర్చుగీస్‌లో భారత ప్రయోజనాల కాపాడుటకై ఏమిత్ర దేశాన్ని కోరడం జరుగుతుందనగా అది సాధారణమైన అంశమని వివరించారు. బ్రిటిష్ అమెరికాలలోని పత్రికలకు పలువే ఆదేశ ప్రభుత్వాలు సూచా గోవా సమస్యపై మనపట్ల వ్యతిరేక భావాన్ని కలిగిస్తున్నాయని ఒక పత్రికా ప్రతినిధి అడుగగా పత్రికలకంటే ఆదేశ ప్రభుత్వాలు ఇంకా సవ్యంగా వ్యవహరించగలవని ఆశించవచ్చునని అన్నారు.

"ప్రభుత్వానికి రెండు మూడు రోజుల్లో రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ నివేదిక అందగలదు. ఈనివేదిక ప్రచురింపబడేముందుగా రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడగలదు. ఈనివేదికపై అంతిమ నిర్ణయాన్ని తీసుకొనేది పార్లమెంటేగాని ప్రభుత్వమైనా ఒకనిష్పక్షిక సంఘం ఏకగ్రీవంగా చేసిన సిఫారసుల అంగీకరించలదు. కాని అతి థంగా తప్పనిసరిగా ఏకగ్రీవ సిఫారసుల అంగీకరించాలనఎక్కడ లేదు. రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసుల గూర్చి సూచా అంతేగాక." అని అన్నారు నెహ్రూ.

ఈ నివేదికలోని సిఫారసుల పట్ల ప్రజలు ప్రశాంతంగా ఉండాలని మీరు అపీల్ చేయగలరా అని అడుగగా అట్టి అవసరమేమీ లేదని ప్రజలఅభిప్రాయాల కనుగొనదలుస్తున్నానని అన్నారు. నివేదికలోని సిఫారసుల అమలులో కానలు చేయడం, రాష్ట్ర శాసనసభలకు పంపడం, రాజ్యాంగంలో మార్పులు మొదలగు అవసర చర్యలు ఉంటాయని అయినా ప్రభుత్వం ఇందులో సిఫారసుల అమలుపరచడంలో ఎట్టిజాప్యం చేయబోదని వివరించారు.

ప్రశ్న:- వచ్చే ఎన్నికలకు ముందు ఇంకా నివేదిక సిఫారసులు అమలుపరచబడగలవా?

నెహ్రూ:- తప్పకుండా, అట్టిఅవకాశాలున్నాయి.

రాష్ట్రాలపునర్నిర్మాణంపై ఈసంఘ నివేదికయే తుది వాక్యమా? లేక ఇంకా ముందుగూడా మార్పులకు ఏమైనా అవకాశాలున్నాయా? అని అడుగగా ప్రచురించగలనాన్నిబట్టి ఈసంఘ విమర్శనం నాకు స్వీకరించాలని అన్నారు. (యు. పి. ఐ)

పుట్‌బాల్ టోర్నమెంటు

హైదరాబాద్, సెప్టెం 28

దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ టోర్నమెంటు పోటీలలో నేడు ఉస్మానియా విశ్వ విద్యాలయ జట్టు పూనా జట్టును రెండు గోల్స్‌తో ఓడించినది. పూనా జట్టు ఒక్క గోలును గూడా చేయలేదు. ఈ రెండు గోల్స్ ఆట యొక్క రెండవ భాగంలో సెంటర్ ఫార్వర్డు నయీమ్ సాధించినవి. ఈ విధంగా ఉస్మానియా నాగపూర్‌లో సెమిఫైనల్స్ పోటీ చేయుటకు అర్హతను సంపాదించుకొన్నది.

బొంబాయి సిలోన్ జట్టుల మధ్య జరిగిన పోటీలో ఎవరికీ గోల్ కాకుండానే డ్రాగా అంతమైనది. తిరిగి ఈ జట్టు రేపు ఆడుతవి.

(యు-పి-ఐ)

రాష్ట్ర పి.ఎస్.పి. భిన్నవాదుల సభలు

పి.ఎస్.పి.లోని ప్రస్తుత చీలికలు సోషలిస్టు ఉద్యమాన్ని బలపరచగలవని శ్రీరాజారాం

హైదరాబాద్, సెప్టెం 28

నేడు దేశమంతటా ప్రజా సోషలిస్టుపార్టీలో అంతరంగికంగా కాన్పిస్తున్న స్పర్ధలు, చీలికలు ఒకందుకు మంచికేనని, సోషలిజానికి బలమైన పునాది వేయుటకు ఇవి తోడ్పడగలవన్న అభిప్రాయాన్ని హయిద్రాబాద్ రాష్ట్ర పి. ఎస్. పి. భిన్నవాదుల మహాసభకు అధ్యక్షతవహించిన బి. రాజారాం ఎం ఎల్. ఎ. తమ అధ్యక్షోపన్యాసంలో వ్యక్తపరిచారు.

పార్టీలోని తొలగిపోవు ఉపకూలేన సోషలిస్టుపార్టీని పీర్పరచుటకు భిన్నవాదులు నేడు రేపు సమావేశపడుతున్నారు. దీనికి డా॥ రాంమనోహర్ లోహియాతోజరపుతున్నారు. ఈ సభల యు. పి. సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌దంబర్‌శుక్ల ప్రారంభించారు.

సోషలిజానికై పు ధైర్యంగా పురోగమించాలని గంధ్రగోశాస్త్రంలో ఉన్న వారిని వదలివేసి ప్రత్త సోషలిస్టు పార్టీని పెర్పరచుకొనడమే ఉత్తమమని రాజారాం అన్నాడు. పార్టీలో చీలికలు స్పర్ధలు ఏర్పడటానికి డాక్టర్ లోహియా విమారేయే నిష్పక్షపాతమే కారణంకాదని గత మూడేండ్ల కాలంలో జరిగిన సంఘటనలు సూచించాయని నూదించారు వీరు. "1948 లో కాంగ్రెస్‌నుండి సోషలిస్టులుబయటికిరావడం నుండిచేయబడినది. గత జనరల్ ఎన్నికలలో పార్టీ నాయకత్వములో నిరాశా నిస్పృహలు ఏర్పడి, ఆశయసాధనకై అడ్డుతోవలు తొక్కనారంభించారు. ఇందువల్ల కొన్ని ఫలితాలు ప్రారంభమైనవి. ఇప్పుడు పరిస్థితులు గమనించినవారు సోషలిజం నమ్ముధరణకై పాటుపడుతుంది బయటికి రానను కట్టినారు. ఇందువల్ల నుంచేకాని చెడు కలుగకోరదు." అని అన్నారు రాజారాం.

అవసరి తీర్మానాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌యొక్క గత ఎనమిది సంవత్సరాల పరిపాలనలో దారిద్ర్యం నిరుద్యోగం పెరిగినదని ఇట్టి కాంగ్రెస్ సోషలిస్టు సమాజ స్థాపనకు నడుంకట్టినదని చెప్పినా ప్రజలు విశ్వసింపలేరని రాజారాం అభిప్రాయపడ్డాడు.

సభకువచ్చిన ప్రతినిధుల ఆహ్వానిస్తూ ఆహ్వానకమిటీ చైర్మన్ ఇది చారిత్రక ప్రాధాన్యతకల సభ కాగలదని అన్నారు. ఇది ప్రజలకు సరియైనమార్గాన్ని చూపుతున్నదా, కాదా విశ్వసించలేరని నేడు ఒక ప్రకటనలో తెలిపినారు. (యు. పి. ఐ.)

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1956 జనవరి 1 వ తేదీ నుండి ఫిబ్రవరి 10 వ తేదీ వరకు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ఎలక్ట్రిసిటీ ఎర్పాటుచేయడానికిగాను లైసెన్సుగల ఎలక్ట్రికల్ కంట్రాక్టర్లనుండి టెండర్లు కోరబడుచున్నవి. హైదరాబాద్ ముకరంజాహిల్ రోడ్‌లో గల ఎగ్జిబిషన్ ఆఫీసులో లభించే నిర్ణీత ఫారాలలో దరఖాస్తులు పంపించాలి.

టెండర్లు పంపించడానికి ఆఖరు గడువు అక్టోబరు 17 సాయంత్రం 5 గంటలు.

శ్రీ రంగా రెడ్డిగారిపై ఆక్షేపణ తీర్మానం

అక్టోబర్ 3 వతేదీన పరిశీలించుటకు అసెంబ్లీ అనుమతి

హైదరాబాద్, సెప్టెం 28

రెవెన్యూ, ఆబ్కారీ, ఆటవికశాఖలమంత్రి కె. వి. రంగారెడ్డిగారి ఆక్షేపణ తీర్మానాన్ని ప్రతిపాదించుటకు ప్రతిపక్ష సభ్యునికి నేడుశాసనసభ అనుమతిచ్చినది. ఈతీర్మానం అక్టోబర్ 3 వ తేదీన చర్చకు రాగలదు.

నేడు శాసనసభలో ప్రతిపక్ష సభ్యులనుండి మొత్తం 58 మంది సభ్యులు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించుటకు తమ అనుమతిని కనబరుస్తూ నలబదినాల్గు. పి. ఎస్. పి. సభ్యుడు ఎమ్. రామారెడ్డి ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నారు. రెవెన్యూ మంత్రి అనుసరిస్తున్న విధానాలు పక్షపాతం ఆక్షేపణకరంగా ఉన్నవని రెవెన్యూశాఖ దైనందిన పరిపాలనలో పేరు అనవసరమైన, అధికతరమైనదో వ్యాఖ్యాన్ని కలిగించుకొంటున్నారని ఇందువల్ల ఉద్యోగులలో నైతికస్థాయి తగ్గుతున్నదని అందువల్ల సభకు ఆక్షేపణను ప్రకటించవలసినదిగా ఇతనితీర్మానం కోరుతున్నది.

ఇంకా ఈ తీర్మానంలో రంగారెడ్డిగారు అసెంబ్లీలోనుబయటను రెవెన్యూశాఖలో గల అవినీతి ఆశ్రితపక్షపాతం లంచగొండితనం మొదలగు దోషాలు నిర్మూలించుటకు పలుసూచనలు తెలిపినా అందు కృతకృత్యం కాలేక పోయినారని పేర్కొంటున్నది.

రెవెన్యూమంత్రి ప్రజాస్వామిక పద్ధతులపై లాకానీ కమిటీల ఏర్పరచలేక పోయినారని గీ చేపా నిశే పెట్టు శ్వాలు ఇంకా సవ్యంగా వ్యవహరించగలవని ఆశించవచ్చునని అన్నారు.

"ప్రభుత్వానికి రెండు మూడు రోజుల్లో రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ నివేదిక అందగలదు. ఈనివేదిక ప్రచురింపబడేముందుగా రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడగలదు. ఈనివేదికపై అంతిమ నిర్ణయాన్ని తీసుకొనేది పార్లమెంటేగాని ప్రభుత్వమైనా ఒకనిష్పక్షిక సంఘం ఏకగ్రీవంగా చేసిన సిఫారసుల అంగీకరించలదు. కాని అతి థంగా తప్పనిసరిగా ఏకగ్రీవ సిఫారసుల అంగీకరించాలనఎక్కడ లేదు. రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసుల గూర్చి సూచా అంతేగాక." అని అన్నారు నెహ్రూ.

ఈ నివేదికలోని సిఫారసుల పట్ల ప్రజలు ప్రశాంతంగా ఉండాలని మీరు అపీల్ చేయగలరా అని అడుగగా అట్టి అవసరమేమీ లేదని ప్రజలఅభిప్రాయాల కనుగొనదలుస్తున్నానని అన్నారు. నివేదికలోని సిఫారసుల అమలులో కానలు చేయడం, రాష్ట్ర శాసనసభలకు పంపడం, రాజ్యాంగంలో మార్పులు మొదలగు అవసర చర్యలు ఉంటాయని అయినా ప్రభుత్వం ఇందులో సిఫారసుల అమలుపరచడంలో ఎట్టిజాప్యం చేయబోదని వివరించారు.

ప్రశ్న:- వచ్చే ఎన్నికలకు ముందు ఇంకా నివేదిక సిఫారసులు అమలుపరచబడగలవా?

నెహ్రూ:- తప్పకుండా, అట్టిఅవకాశాలున్నాయి.

రాష్ట్రాలపునర్నిర్మాణంపై ఈసంఘ నివేదికయే తుది వాక్యమా? లేక ఇంకా ముందుగూడా మార్పులకు ఏమైనా అవకాశాలున్నాయా? అని అడుగగా ప్రచురించగలనాన్నిబట్టి ఈసంఘ విమర్శనం నాకు స్వీకరించాలని అన్నారు. (యు. పి. ఐ)

బొంబాయి శాసనసభ

కాంగ్రెస్‌లో నేడు ప్రతిపక్ష నాయకుని చేరిక

పూనా, సెప్టెం 28

బొంబాయి శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు తులసీదాస్ జాధవ్ రేపు తమ పార్టీని వదలి కాంగ్రెస్‌లో చేరగలడు. కాయ కాంగ్రెస్‌లో చేరుటకు తుదినిర్ణయాన్ని తీసుకొన్నానని ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాన్ని స్వీకరింపగలనని ప్రకటించాడు. (యు.పి.ఐ.)

పబ్లిక్ వర్క్స్, కార్మిక శాఖల ఉపమంత్రి శ్రీ ఎం-ఎస్ రాజలింగం అక్టోబరు 2వ తేదీన కాకినాడ

హైదరాబాద్ నుండి బయలు దేరి అదే రోజున జిల్లాలో, యర్నగుడెం, బిజాలలో పర్యటిస్తారు. జిల్లా పర్యటనలో, బిజాలలో గాంధీజయంతి ఉత్సవాలలో పాల్గొంటారు. అక్టోబరు 3వ తేదీన యర్నాగుడెం నుండి బయలుదేరి కోయిల్ సాగర్ వెళ్ళి ప్రాజెక్టు పరిశీలనా సంతరం హైదరాబాద్ వస్తారు.

జర్నలిస్టుల ఉద్యోగ పరిస్థితుల బిల్లు

రాజ్యసభలో కేస్కార్ ప్రతిపాదన

కొత్తఢిల్లీ, సెప్టెం 28

వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యోగపరిస్థితుల క్రమపరచుటకై నేడు రాజ్యసభలో సమాచారప్రసార శాఖామంత్రి డా॥ బి-వి- కేస్కార్ బిల్లుప్రతిపాదించారు- ఈబిల్లుప్రకారం 20వ క్లాజు వర్కింగు జర్నలిస్టుల కనీసవేతనాల నిర్ణయానికై ప్రభుత్వం ఒక కనీసవేతన నిర్ణయబోర్డును ఏర్పరచాలన్ని కోరుతున్నది.

ఈబోర్డులో వర్కింగ్ జర్నలిస్టులు పత్రికలయజమానుల ప్రతినిధులు సరిసమాన సంఖ్యలో ఉంటారు. వీరికి స్వతంత్రవ్యక్తి ఒకరు చైర్‌మెన్‌గా ఉంటారు. వీరందరిని ప్రభుత్వమే నామినేట్ చేస్తుంది. ఈబోర్డుతీర్మానాన్ని వార్తాపత్రికల యజమానులు తప్పనిసరిగా అమలుపరచవలెను.

వర్కింగు జర్నలిస్టులు ఉద్యోగం నుండి తీసివేయుటకై ఈబిలువకర్తలు ప్రకారం నోటీసులఇవ్వాలి.

(1) ఎడిటర్, లీడర్ రైటర్, న్యూస్ ఎడిటర్లు ఇతర వర్కింగ్ జర్నలిస్టులయినవారూడు నెలలముందు రిటైర్‌మెంట్ నోటీసు ఇవ్వాలి. (2) ఇతరతరగతులకు చెందిన జర్నలిస్టయిన నెలరోజుల నోటీసు. 1954 జూలై 14 నుండి 1955 మార్చి 2 లోగా తొలగించబడిన వర్కింగ్ జర్నలిస్టులవిషయమై ఈబిల్లులో ఒకనెల వేతనం జరిమానా సర్వీసునుబట్టి ఏడాదికి 15 రోజుల వేతనాన్ని కట్టివ్వాలని ఒక క్లాజుకలదు.

మూడు సంవత్సరాలకు తక్కువ కాలంగా సర్వీసులోఉన్న వర్కింగ్ జర్నలిస్టును పత్రికా యజమాని ఉద్యోగం నుండి తొలగించినా లేక అతడు చనిపోయినా, స్వల్పకాలంగా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చినా లేక మరే కారణంవల్ల వైదొలగినా అతనికి లేక అతనివారసునికి మరణించేవరకు లో పనిచేసినకాలానికి 15 రోజులజీతపు గ్రాట్యుటీనట్టి ఇవ్వవలెను. పనిచేసిన కాలానికన్నా తక్కువ జర్నలిస్టులు పనిచేసే పత్రికల విషయమై ఇంకాతక్కువ గ్రాట్యుటీఇచ్చుటకు అవకాశంకల్పించబడినది.

వర్కింగ్ జర్నలిస్టులపని గంటల విషయమై పరుగనగా జాలగువారాలలో సూటాఅయవది గంటలకన్నా ఎక్కువ పనిచేయించరాదని ఈబిల్లు నిర్వచిస్తున్నది. వారానికివైనా ఒక రోజు సెలవుతీసుకొనవచ్చును. పండుగలు, క్యాజువల్ లీవులుఇరవైదినములయిన సెలవులుకాక వర్కింగ్ జర్నలిస్టులకు ఏడాదికి 30రోజులు జీతంపై సెలవు, మెడికల్ సర్టిఫికెట్‌పై మరి ఇరవైరోజులు జీతంపై సెలవుఇవ్వబడవలెను. ఇరవది లేక అంతకుఎక్కువ మంది పనివారలుగల వార్తాపత్రికలకు పారిశ్రామిక ఉద్యోగ చట్టాన్ని అనుసరిస్తూ ఈబిల్లులో అవకాశంఇవ్వబడినది. 1952వ సంవత్సరపు ఎంప్లాయిమెంటు ప్రావిడెంట్‌ఫండ్ చట్టము సూచా వార్తాపత్రికలకు ఈబిల్లు సమానరించి వర్తింప చేయబడగలదు. వార్తాపత్రికా సంస్థ అనగా బిల్లుఇచ్చిన నిర్వచనలో వార్తాసంస్థలు సిండికేట్‌లుచేర్చబడినవి. ఈబిల్లు ఉద్దేశాలు కారణాలలో ప్రెస్‌కమిషన్ సిఫారసులకు అనుసరించి కనీసవేతనములు ఏర్పరచవలసివున్నా ఇతర కారణములదృష్టిలోనికి తీసుకొని బోర్డుల ఏర్పాటుకు ఉద్దేశింపబడినదని పేర్కొనబడినది.

వర్కింగ్ జర్నలిస్టుల కనీసవేతనాల నిర్ణయంలో వీరితో పోల్చదగిన ఇతర ఉద్యోగాలు, వార్తాపత్రికపరిస్థితులు, ఇతరఅంశాల దృష్టిలోనికి తీసుకొనబడగలవు.

(యు-పి-ఐ)

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ సంబంధాలు

సామరస్యంగానే ఉన్నవని 1953-54 నివేదిక చర్చ సందర్భంలో వివరణ

హైదరాబాద్, సెప్టెం 28

రాష్ట్ర శాసనసభ నేడు మూడు అధికార బిల్లులు ఆమోదించినది. 1953-54 వ సంవత్సరపు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివేదికను గూడా పరిశీలించినది.

నేడు ఆమోదింపబడిన బిల్లులు:- హైదరాబాద్ శాసనసభ సభ్యులవేతనములు అలవెన్సులసవరణబిల్లు, హైదరాబాద్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యకలాపాల విస్తరణబిల్లు, హైదరాబాద్ జిల్లా అధికారులబిల్లు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివేదికపై ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ కమిషన్ సిఫారసుల ప్రభుత్వం పూర్తిగా అమలు పరిచాలని దీని కొన్ని సిఫారసుల ప్రభుత్వం ఖాతరు చేయలేదని కొన్ని నియామకాల విషయమైప్రభుత్వం ఆక్షేపపక్షపాతాన్ని చూపినదని అన్నారు.

ముఖ్యమంత్రి రాజకృష్ణారావుగారు దర్పణ సమాధానమిస్తూ ప్రభుత్వం కొన్ని కమిషన్ సిఫారసుల విషయమై అమోదింపకపోవలసివచ్చినదో వివరించారు. జైళ్ళశాఖలో ప్రభుత్వం కొందరు కాంతిశేషుల నియమించడం కేంద్రప్రభుత్వ విధానాన్ని అనుసరించి జరిగినదని సమర్థించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు ప్రభుత్వం మధ్య సంబంధాలు సౌజన్యంగానే ఉన్నవని విమైనా విభేదాలు పొడమాపిన సంప్రదింపులు ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా సమన్వయం చేసుకొనబడుతున్నవని అన్నారు.

కమిషన్ చేసిన సిఫారసుల 453 కేసుల విషయమై ప్రభుత్వం అంగీకరించినదని ఇక్కడ అయిదు కేసుల విషయమై అంగీకరింపలాక పోయినదని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. ఇంకా 172 కేసుల విషయమై కమిషన్ సిఫారసులు పరిశీలనలో ఉన్నాయి. (ఎ.ఎన్.ఎస్)

సికింద్రాబాద్ మునిసిపాలిటీ

కార్మికుల ఉరేగింపు ఆటకాయింపు

హైదరాబాద్, సెప్టెం 28

కనీస వేతన కమిటీ సిఫారసుల అమలు జరపవలసిందుకు స్పీకర్‌కు మెమొరాండాన్ని సమర్పించుటకు ఉద్దేశించి అసెంబ్లీకి వస్తున్న 500 మంది సికింద్రాబాద్ మునిసిపల్ వర్కర్ల ఉరేగింపును నేటి సాయంత్రం పోలీసులు అడుకాయించారు. ఈ ఉరేగింపుకు జనరల్ సంఘనాయకుడు సంగమూర్తి నాయకత్వం వహించాడు.

ఉరేగింపులోనికి వచ్చినవారు ప్రతినిధుల స్వీకరణకు కలియబడక పోలీసులు తరువాత అడుకుతింపారు. (యు- పి- ఐ)

బొగ్గుగనుల్ని జాతీయం చేయాలి

పార్లమెంటు అంచనాలకమిటీ సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెం 27

బొగ్గు గనుల్ని జాతీయంచేయడం దాని అభివృద్ధికి అవ్యవధానపరుని పార్లమెంటు అంచనాలసంఘం సిఫారసు చేసింది. కాని వెంటనే ప్రైవేటు కాలరీలన్నిటినీ తీసుకొనడానికి తగినంత స్థోమత ప్రభుత్వానికి లేకుంటే కొన్ని పరిస్థితులలో మరి కొంతకాలం ప్రైవేటువర్గాలే ఈ కాలరీలను నిర్వహించడానికి అనుమతింపబడవచ్చు.

ఈ కమిటీ నివేదిక అధ్యక్షుడు శ్రీ బలవంతరాయ్ మెహతాచే నేడు పార్లమెంటుకు సమర్పింపబడింది.

ఈ నివేదికకు అభిప్రాయాలను అలపరచడానికి బొగ్గు కమీషనర్ పదవిని పేర్కొన్నది.

(యు- పి- ఐ)

ప్రభుత్వం ఆలోచిస్తానంలో ఈరెండు కర్మాయాలను ప్రవేశపెట్టి నపని ప్రభుత్వపు ఈనిర్ణయం అమలుల గఫార్‌ఖాన్‌కు వివరించవలసినప్పుడే తెలుపబడినదని అధికార వర్గాలు తెలుపుతున్నవి. నేడు బాద్‌షాఖాన్ పంజాబ్ ఎం-ఎస్- నయ్యద్‌తో సుదీర్ఘసంప్రదింపుల జరిపారు. (యు-పి-ఐ)

అబ్దుల్ గఫార్‌ఖాన్

భవిష్యత్ కార్యక్రమం ఇంకా నిర్ణయించుకొనలేదని ప్రకటన

కరాచి, సెప్టెం 28

ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ ఇక్కడ మాట్లాడుతూ, ఇంకాతమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకొనలేదని ప్రభుత్వఅధికారులతో తాము జరిపే సంప్రదింపులపై ఇది ఆధారపడిఉండగలదని తాము ఇక్కడ పేర్కొన్నారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్ సెప్టెం 28	
ప్రారంభం	32.79
ముగింపు	32.83

కడపటి వార్తలు

ఇంగ్లీషుపై పంత్ అక్కసు

లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 28

మన రాయబారులు విదేశ అధికారులకు తమతమ అధికారపత్రాలను ఇంగ్లీషులోనే యివ్వడంవలన దేశ గౌరవానికి ప్రయోజనం కలుగుతుందా అని హిందీవాదియైన కేంద్ర ప్రభుత్వ హోంమంత్రి పంతిట్‌పంత్ నిన్నలోక్‌సభలో హిందీభాషా కమీషన్ నివేదికపై మెంటరీ డిమాండ్లపై ప్రసంగిస్తూ అన్నారు.

ఆఫ్ఘనిస్తాన్ రాజు గౌరవార్థం యిక్కడ జరిగిన ఒక విందులో ప్రస్తావించి, అక్కడ ఇండియా ప్రతినిధి ఇంగ్లీషులో మాట్లాడినందులకు రాజు ఆశ్చర్యపడినట్లు తెలిపారు. భారతదేశానికి జాతీయభాష లేదా? భారతదేశ స్వాతంత్ర్యానికి అర్థమేమిటి? అని ఆయన ప్రశ్నించారు.

దేశ ఆత్మగౌరవం ఒక జాతీయ భాషను రూపొందించుకొని, అందరూ దానిలో మాట్లాడటంపై ఆధారపడి వుంటుందని శ్రీపంత్ అన్నారు.

ఈజిప్టు సైన్యానికి ప్రత్యేక శిక్షణ

కైరో, సెప్టెం 27

నస్లిమెంటరీ శిక్షణకొరకు ఈజిప్టు ప్రభుత్వం సైన్యాన్ని పునరుద్ధరిస్తుందని నేడిక్కడ ప్రకటించబడింది.

సైనికాధికారి మేజర్ జనరల్ రిబగల్లా అత్తేయి విలేఖరులతో మాట్లాడుచు యుద్ధంవస్తే ఈ శక్తులు ఎంత సమర్థతతో, సత్వరం పనిచేస్తాయో దానిపై ఆధారపడి వుండునని అన్నారు.

29వ తేదిన ఘనవైద్యునిరాక!

కలకాలపండిత డుర్గాదత్తశర్మ వైద్యవాచస్పతులు ప్రపంచప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు హైదరాబాదు వచ్చుచున్నారు.

విశాఖపట్నం, రాజమండ్రి విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం, తెనాలి, ఒంగోలు, మైనూరు, కోయంబుత్తూరు, మధురై, తిరుచునాపల్లి, కుంభకోణం కాలికట్, ఎర్నాకులం, త్రివేండ్రం, నాగర్‌కోయిల్, తిరునల్వేలి, కొట్టాయమ్‌లలోనికి వచ్చుచున్నారు.

హైదరాబాదులో ప్రతినెల 29 వ తేదీన శాలివాహన్ హోటల్, కింగ్‌కోఠీరోడ్, ఫోన్: 5591. ఉ॥ 9-30 నుండి 12-30 వరకు సా॥ 4-0 నుండి 7.30 వరకు వారిని కలుసుకొని సలహాపొందుడు. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణముచేయుదురు.

"నవరత్నకల్ప" వాడండి-

రవలు, రత్నములు, ముత్యము పగడము పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి, వగైరా తొమ్మిది విలువగల రాళ్ళు కలిసినది;

దీర్ఘవ్యాధులు నిర్మూలమునకు:- నుండెజబ్బు, హిస్టీరియా, వరములలో మొలలు, దీర్ఘనము మటుత్వము, అతిమూత్ర వ్యాధి, మతిమరుపు, నెత్తురుచెడిపోవుట అజీర్ణవ్యాధి.

ఈ మందును ఉపయోగించండి.

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒకటే మందు.

అన్ని క్యాంపుల అత్యావసరక, జరియుఉపదేశ లెటరేడరుపవ్రాయండి

Nava ratna kalpa-pharmacy
Jullundur City (India)

గ్యారెంటీ:- నవరత్న.

సెంట్రల్ రైల్వే. టైమ్ టేబిల్

1955 అక్టోబర్ 1 వ తేదీ నుండి కొత్త టైమ్ టేబిల్ అమలులోనికి రానున్నది. స్టేషనుల వద్ద షీట్ టైమ్‌టేబిల్స్ ప్రదర్శించబడును. మార్పుల వివరములు స్టేషనుమాస్టర్ నుండి ముందుగా పొందగలరు.

శుభమస్తు॥ నిజ భాద్రపద శు॥ ౧॥ రా. 2-4 శక శ. 4-37 ఉ. వ. 7-17 మొ॥ 8 59 వరకు.

క్లేశం - తపశ్చర్య

'క్లేశం ద్వారా నే పునః నవవిధానం గోచరమవుతుంది' అని పెద్దలన్నారు.

అందువల్ల స్వరాజ్యం కొరకు చేసిన తపశ్చర్య సఫలమగాగానే, పేరే తపశ్చర్యను మనం ఆరంభము చేయవలసివుంటియు. దానివల్లనే మన తేజస్సు వృద్ధి పొందగలదు.

—వినోబా

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 4280
1955 సెప్టెంబరు 29 గురువారము

పాఠశాలల పాఠ్య పుస్తకాలు

భారతదేశములో తిరువాన్కూరు - కొచ్చిన్, పంజాబు మున్నగు కొన్ని స్టేట్లలో ప్రభుత్వాలే స్వయంగా పాఠ్య పుస్తకాలను సిద్ధము చేయించి విద్యార్థులకు అందజేస్తున్నవి. క్రమక్రమంగా నిర్బంధ ప్రాథమిక విద్య అన్ని స్టేట్లలో ప్రవేశపెట్టబడుతున్నది. అందుచే పూర్వంకన్న నేడు పాఠ్య పుస్తకాల ప్రాముఖ్యం అధికమైందని వేరుగా చెప్పవలసిన అవసరముండదు. పాఠ్య పుస్తకాలను సిద్ధంచేసే బాధ్యత ప్రయివేటు ప్రకాశకులకు వదలిపెట్టుట యిక ముందు శ్రేయస్కరము కాజాలదు. పరిపాలనా వ్యవస్థలోనున్న లోపాలవల్ల లాభపడే పుస్తక ప్రచురణకర్తలు యెల్లప్పుడు స్వలాభాలనే ఆలోచిస్తున్నారు గాని విద్యార్థుల అవసరాలను గుర్తించుటలేదు. అంతేగాక ప్రతి ఒకటి రెండు సంవత్సరాలకు అన్ని పుస్తకాలు మార్చివేసి పుస్తకాల వ్యాపారాన్ని అభివృద్ధివరచుట జరుగుచున్నది గాని యేవో పాతపుస్తకాలలో వని వెళ్ళదీసుకొనే అవకాశం బీద విద్యార్థులకు లేకుండా పోతున్నది. ఒక వైపు నిర్బంధ విద్యను ప్రవేశపెడుతూ మరొక వైపు యీ విధమైన విధానాన్ని అవలంబించుట యెంత మాత్రం సమంజసము కాజాలదు.

ఒకేదృష్టిలో క్రమంగా విద్యాప్రమాణాన్ని పెంచుతూ వ్రాసిన పుస్తకాలను చదివే అవకాశం లభించని విద్యార్థులు తబ్బిబ్బుపడుట జరుగుచున్నది. పాఠశాలల పాఠ్య పుస్తకాలు ప్రచురించే విషయంలో సిఫారసులు చేయుటకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంచేవేర్పాటుచేయబడిన కమిటీ యీ కార్యభారాన్ని నిర్వహించుటకై చట్టరీత్యా ఒక సంఘాన్ని నెలకొల్పుట అవసరమని సూచించినది. కువ్వుస్వామి కమిటీ సిఫారసుల ఆధారంపై యీ కమిటీ సృష్టించబడి యుండెను. ఈ విధంగా యేర్పడనున్న సంఘానికి పాఠ్య పుస్తకాలు తయారుచేయించి అవసరమైతే ప్రయివేటు ప్రెస్సుల సహాయముతో వానిని ముద్రించే సర్వాధికారాలుండవలెనని సూచింపబడినది.

ఈ విషయాన్ని గురించి మేము తరువాతముందెన్నో సార్లు ప్రస్తావించియున్నాము. కాని హైదరాబాద్ స్టేటు ప్రభుత్వ విద్యాశాఖ యెంతమాత్రం ఆలోచించినట్లు లేదు. ఈ విధానము వారికి నచ్చలేదేమో! మరొకపర్యాయం అన్ని విషయాలు ఆలోచించుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంవలె ఒక విచారణసంఘాన్ని నియమించుట అవసరం. ప్రజానాయకులు శాసనసభ్యులు ఈ విషయాన్ని గురించి ఆలోచించవలెనని మేము సూచిస్తున్నాము. క్రమముగా అన్ని రాష్ట్రాలు యీ విధానాన్ని ఆమోదిస్తుండ మనం ఆలోచించకపోవుట యెంతవరకు సమంజసమో విద్యాశాఖామాత్యులే తెలియజెప్పవలెను. ప్రభుత్వ పాఠశాల పాఠ్య పుస్తకాలను ప్రచురించుటవలన దీనివల్ల ప్రభుత్వానికి కొంత ఆదాయం కలుగుటే గాక ప్రజావసరాలను సరిగా గుర్తించి నేటి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు సిద్ధంచేయించి తద్వారా బోధించే అవకాశ మేర్పడగలదు. ప్రభుత్వం ఒకేసారి యీ కార్యభారాన్ని వహించజాలక పోయినచో ప్రాథమిక పాఠశాలలలో ప్రారంభించవచ్చును. ప్రచురణ కష్టమని లోచినచో పుస్తకాలు సిద్ధము చేయించి ప్రచురణ కార్యాన్ని బాధ్యతగల ప్రజాసంస్థల కప్పగించవచ్చును.

హైదరాబాద్ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా యీ బాధ్యతను స్వీకరించునని ఆశిస్తున్నాము.

చేనేత కాంగ్రెస్

స్థాయీసంఘ నిర్ణయాలు

హుయిద్రాబాద్, సెప్టెం 28

హుయిద్రాబాదు స్టేట్ చేనేత కాంగ్రెసు స్థాయీసంఘ సమావేశము, కేంద్రీయ చేనేత సహకారసంఘ కార్యాలయములో శ్రీ కొండా లక్ష్మణ్ గారి అధ్యక్షతన సెప్టెంబర్ 25,26 తేదీలలో జరిగి యీదిగువ నిర్ణయాలు గావించినది.

స్టేట్ చేనేత కాంగ్రెస్ నభ్యత్వం నాలుగుఅణాలకు బదులుగా రెండణాలుగా నిర్ణయిస్తూ ఈ దినము నుండి పట్టీ సంఘమునకు అణా, జిల్లా సంఘమునకు అర్ధణా, రాష్ట్ర సంఘమునకు అర్ధణాగ నిర్ణయించనైనది.

సభ్యత్వ ఫారాల ఖర్చుపట్టీ సంఘాలే, భరించవలయునని తీర్మానించుట సభ్యత్వము చేర్పించుగడువు 1955 డిసెంబర్ ఆఖరువరకు పొడిగించనైనది.

ఇంతవరకు చేర్పించబడిన ఇప్పటి సభ్యత్వరుసుము నాలుగణాల నుండి రెండుఅణాలు తిరుగఇవ్వటంగాని లేక అతన్నిసమ్మతితో ఇతరసభ్యుల్ని చేర్పించటం గాని జరిపిందవలయునని కోరబడినది.

కమంగో కమిటీ రిపోర్టు చేనేత పరిశ్రమకు విఘాతకరమని, విమర్శించుచు ఆలిండియా బోర్డువారి తీర్మానములకు బలపరచుచు, పూజ్యవినోబా భావేగారి భూదానోద్యమ కార్యక్రమము విజయవంతముగా నెరవేరవలెనని కోరుచు తీర్మానములు గావించబడినవి.

సవరణ

నిన్నటి గోలకొండ పత్రిక మొదటి పేజీలో మొన్నటి రాష్ట్ర శాసనసభ అనధికార దినకార్యక్రమంలో గోవా తీర్మానం త్రోసివేయబడినట్లు పొరబాటున ప్రకటించబడినది. ఆ తీర్మానంపై చర్చ జరుగుచుండగా శాసనసభ వాయిదా పడినట్లు పాఠకులు సవరించుకొనగా ప్రార్థన. — సం॥

గనికార్మికుల పిల్లలకు శిక్షణ

మూడేండ్లలో 300 మందికి గరప నిర్ణయం

కొత్తగూడెం, సెప్టెం 28

సింగరేణి కాలరీలలో ఉన్నతవర్యవేక్షక ఉద్యోగాలకు గాను బొగ్గుగని కార్మికుల పిల్లలు 300 మందికి శిక్షణ గరపాలని కాలరీస్ అప్రెంటీస్ అసోసియేషన్ నిర్ణయించినది.

ఇప్పటికి 150 మంది అప్రెంటీస్‌కు శిక్షణపాఠశాలలోనికి చేర్చుకొన్నారు. మూడేండ్లలో 300మందికి శిక్షణ గరపబడుతుంది.

కంపెనీ అధికారులకు ఇటీవల నాగపూర్, బిలాస్‌పూర్, హీరాఖండ్‌లలోని పారిశ్రామిక ఇంజనీరింగు కేంద్రాలలో శర్యటించి ఈ విషయమై స్టేట్ అప్రెంటీసెస్‌కు శిక్షణ గరపుటకు ప్రభుత్వ ప్రణాళికల్ని పరిశీలించారు.

ఆరణాల కోసం రాజీనామా

తూ॥ బెంగాల్‌లో ఒక గౌరవ మేజిస్ట్రేటు చర్య

మైమెనసింగ్, సెప్టెం 28

తూర్పుబెంగాల్‌లోని మైమెనసింగ్ గౌరవమేజిస్ట్రేటు అబుల్‌హుసేన్ కేవలం ఆరణాలకుగల తన ప్రయాణ ఖర్చులబిల్లు చెల్లించకపోవడం వలన వచ్చిన వివాదఫలితంగా తన పదవికి రాజీనామాయిచ్చారు.

ప్రయాణఖర్చు తీసుకొనే హక్కుగల ఈగౌరవ మేజిస్ట్రేటు వర్షంపడిన ఒకరోజున కోర్టుకు రిక్షాలో రావడానికి ఖర్చయిన ఆరణాలకు ఒకబిల్లుకు అంగీకరించారు. కాని ఈ బిల్లు ఆమోదించబడలేదు.

ఈ పరిస్థితులలో ఆయన అధికారులకు రాజీనామాను అందజేయగా అది ఆమోదించబడింది. (యు పి-బి-)

జాతీయ కార్య వర్గానికి సమర్పన

నాలుగు జిల్లాల పి. యస్. పి. కమిటీలచే

హుయిద్రాబాద్, సెప్టెం 28

రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీరామమూర్తి గారుమరొక ప్రకటనచేస్తూ ప్రజా సోషలిస్టుపార్టీ నల్గొండ, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగరంజిల్లా కమిటీలనమావేశమైనవి శ్రీ ఆర్.వి. బీరప్ వి.శ కాత్రా, సి. మాధవరెడ్డి ఎం. పి తదితరులు ప్రసంగించారని చెప్పారు.

జాతీయ కార్యవర్గ నిర్ణయాలను వికగ్రీవంగా ఆమోదించి సెప్టెంబరు 28, 29 తేదీలలో కిషింద్రాబాద్‌లో జరిగే అనంతర్పత్తి వాదులసమావేశాన్ని బహిష్కరించడానికి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. అక్టోబరు రెండవ వారంలో పి-ఎస్-పి జనరలన్న సమావేశంలో పాల్గొనడానికి ప్రతినిధులు నిర్ణయించుకొన్నారు. ఆ సమావేశానికి ఆచార్య జె. బి. కృపలానీ ప్రారంభోత్సవం చేస్తారు.

రష్యా ఆహ్వానానికి తిరస్కృతి

జపానుప్రధాని ప్రకటన

టోక్యో, సెప్టెం 28

మాస్కోకు రావలసిందిగా సోవియట్ ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని జపానుప్రధాని ఇచిరో హతోయామా నేడు త్రోసిపుచ్చారు.

ఈనిర్ణయాన్ని నిన్న జపాన్‌మంత్రివర్గానికి ప్రధాని తెలిపారని మంత్రివర్గ కార్యదర్శి నేడు తెలిపారు. "నేనిప్పుడు మాస్కోవెళ్ళాలని సంకల్పించడంలేదు." అని ప్రధానిఅన్నారట.

జపాను రష్యాసమావేశాలు ఇప్పటికే కొంత ప్రయోజనాన్ని సాధించినవి. ఉభయదేశాలమధ్య రాయబార సంబంధాలను పునః పారంభించే అవకాశాలు యేర్పడగలవని ప్రధాని నేడు కన్సర్వేటివ్‌ల సమావేశములో ప్రకటించారు.

హైకోర్టు పనివారల సంఘ

కార్యవర్గం సెప్టెంబరు 26వ తేదీన శ్రీ పి. లక్ష్మీనారాయణ అధ్యక్షతలో సమావేశమై కార్మిక అపిలేట్ ట్రిబ్యునల్ అవార్డు దృష్ట్యా కలుగుతున్న సమస్యల్ని చర్చించారు.

కమ్యూనిస్టుల విడుదల పిటీషన్ త్రోసివేత

పోలీసు కానిస్టేబిల్ హత్యాకేసు

హైదరాబాద్, సెప్టెం 28

యావజ్జీవ కైదుశిక్ష విధించబడిన ఆరుగురు కమ్యూనిస్టుల్ని విడుదల చేయవలసిందిగా హైపరిల్లా గ్రామస్థుల తరఫున దాఖలుచేయబడిన పిటీషన్‌ను నేడు హైదరాబాద్ హైకోర్టు త్రోసివేసింది.

లక్కా గోవయ్య, పల్లపు కొమర్వెల్లి, దుస్సాశివలింగ, దెడెకుల మల్లేశ్, పందేల బుచ్చిరాములు, గొడుగులక్ష్మయ్య అనే ఈ ఆరుగురు కమ్యూనిస్టులకు రాజేశంఅనే పోలీసు కానిస్టేబిల్‌ను హత్యచేసిన నేరంపై ముందుగా వరంగల్ సెషన్స్ జడ్జి తీర్పు విధించారు. తరువాత హైకోర్టు ఆ శిక్షను జీవితఖైదుగా తగ్గించినది. అపీలు చేసుకోవడానికి ప్రత్యేక అనుమతి యివ్వాలనేవారి అభ్యర్థనను సుప్రీంకోర్టు కూడ నిరాకరించింది.

ఈ కమ్యూనిస్టులు 1948 జూలై 30వతేదీన పెద్దముప్పారం గ్రామంలో రాజేశం అనే పోలీసు కానిస్టేబిల్ అన్నం తింటుండగా హత్యచేసినట్లు ఆరోపించబడింది.

క్రమశిక్షణతో మెలగండి

విద్యార్థులకు ఆంధ్రపితామహుని హితవు

హైదరాబాద్, సెప్టెం 28

హైదరాబాద్ వివేకవర్ధినీ ఎక్స్‌లేజియర్ హయిస్కూలు విద్యార్థి సంఘ వార్షికోత్సవం 26వతేదీ సాయంత్రం జరిగింది. శ్రీ ఎం. పి. సూరి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర పితామహ శ్రీ కూడపాటి హనుమంతరావుగారు ప్రారంభోత్సవం చేస్తూ తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఉర్దూ, ఇంగ్లీషు భోధనభాషలతో పరిచయమైనట్లు తన మాతృభాష తెలుగును ద్వితీయభాషగాకూడ నేర్వకపోయినట్లు తెలిపారు. ప్రస్తుత విద్యార్థులు తమ మాతృభాషనే బోధనాభాషగా కలిగిఉన్నందుకు అభినందించారు. పాఠశాలలోనూ, వెలుపలకూడ క్రమశిక్షణను కలిగి మెలగాలని ఆయన విద్యార్థులకు ఉద్బోధించారు. ఉపాధ్యాయులపట్ల భక్తి గౌరవాలతో మెలగి వారి మార్గదర్శకత్వాన్ని పొందాలన్నారు. సత్పౌరులు కావలసిందిగా ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు తరువాత ప్రసంగిస్తూ శ్రీ హనుమంతరావుగారి హితవును పాటించవలసిందిగా విజ్ఞప్తిచేశారు. విద్యార్థులు ఎట్టి రాజకీయ సంస్థలోనూ పాల్గొనకూడదని ఆయన ఉద్బోధించారు.

సాధువుల మేలా

ప్రాముఖ్యము గల్గినవైనం

ఇండోర్, సెప్టెం 28

సెప్టెంబరు 21వతేదీన జరిగినప్రత్యేక స్నానాలదినం "దివాజవర్య" సందర్భంలో యిక్కడికి వచ్చిన ప్రత్యేక రైలు నానిక్‌కు 10 మంది ప్రయాణీకులనే కొనివచ్చినది. అందు నలుగురు భిక్షుకులు.

లక్షలాదిసాధువులు ఇతరులు నానిక్ వద్ద ప్రతిఏటా ఈతోజున చేరుతుండేవారు కాని ఈసారి అసంఖ్యాకులు తక్కువగా ఉండటం అధికారుల్ని ఆశ్చర్యపరిచింది.

ప॥ పాకిస్తాన్‌లో పంజాబ్ స్థానాలు

40 కి ఎక్కువ ఉండరాదని నిర్ణయం

కరాచి, సెప్టెంబరు 28

పంజాబ్‌కు వచ్చే 10 సంవత్సరాలలోనూ పశ్చిమ పాకిస్థాన్ శాసనసభలో 40 స్థానాలకు ఎక్కువుండరాదని యునిఖిహరన్ (ముస్లింలీగ్) ప్రతిపాదించిన సవరణను పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు నిన్న ఆమోదించినది. ఎన్నికైనతరువాత 60 రోజులలోగా పశ్చిమపాకిస్థాన్ శాసనసభ సమావేశం కావాలనే ప్రతిపక్షసవరణను కూడా సభ ఆమోదించినది. ఈ సభకు ఎన్నికజరిగే తేదీ సమయాలను గవర్నరు జనరల్ నిర్ణయిస్తారు.

కమ్యూనిస్టుపై హత్యానేరం

పునః పరిశీలనకు హైకోర్టు తీర్పు

హుయిద్రాబాద్, సెప్టెంబర్ 28

కూచీకేసులో ఒక కమ్యూనిస్టుకు ఉరిశిక్ష విధించబడిన కేసులో ముగ్గురు ముద్దాయిలకు సాక్ష్యులను విచారించి అపైలుకు హైకోర్టుకు రెండుమాసాలలోగా పంపించాలని న్యాయమూర్తి మనోహర ప్రసాద్, న్యాయమూర్తి కమరయ్యంగారలతో కూడినహుయిద్రాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు నల్లగొండ జిల్లా సెషన్స్‌జడ్జికి తీర్పు చేసింది.

ఈ కేసులో పేటరాములు అనే కమ్యూనిస్టుకు ఇరువురిని హత్యచేసినందులకు మరణశిక్ష విధించబడి అపైలు స్వీకరణకు హైకోర్టుకు పంపించబడింది. ముద్దాయి తరఫున తగినంత సాక్ష్యాన్ని క్రిందికోర్టు తీసుకొనలేదని అడ్వొకేటు మనోహర రావు కక్షిదారు అభ్యంతరం తెలిపారు.

నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా యట్టబండ గ్రామంలో 1951 జూలై 13 వ తేదీన జరిగిన మూడు కూలీలలో ముద్దాయి రెండు హత్యలకు బాధ్యుడని క్రిందికోర్టు స్వీకరించినది.

అగ్రరాజ్యాల విదేశ మంత్రుల సమావేశం

న్యూయార్క్, సెప్టెంబరు 28

నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు నిన్న న్యూయార్క్‌హోటలులో ఒక విందులో కలుసుకొన్నారు. వారు రాబోవు జెనీవా సమావేశ కార్యక్రమంపై సంప్రతింపులు జరిపారు.

ఈ సమావేశాన్ని సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీమాలటోవ్‌తో చర్చించడానికి బ్రిటన్, ఫ్రాంస్, అమెరికా విదేశాంగ మంత్రులు మాక్‌మిలన్, పినే, డల్లస్‌లు నిర్ణయించారు.

అఖిలభారత వ్యవసాయ సమావేశం

కాలిపాంగ్, సెప్టెంబరు 28

అఖిలభారత వ్యవసాయ సమావేశం అక్టోబరు 5 వ తేదీన గాంగ్‌టాక్ (సిక్కిం)లో జరుగునని అధికారికంగా ప్రకటించబడింది. ఈ సందర్భంలో భారతదేశమంతటినుండి 100 మంది వ్యవసాయదారులు వచ్చి పాల్గొంటారని భావించబడుతున్నది.

విద్యార్థులలో ఒకే సంఘం ఉండాలని విద్యార్థుల వాంఛ

హుయిద్రాబాద్, సెప్టెంబర్ 28

అఖిల హుయిద్రాబాద్ విద్యార్థి సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీజగదీశ్‌చందర్ మెదక్, రామాయంపేట, జోగిపేట, అందోలులలో పర్యటించి, విద్యార్థి సమావేశాలలో ప్రసంగించారు.

శ్రీజగదీశ్ ఒక ప్రకటనలో విద్యార్థులకు ఒకే సంఘం ఉండాలనే వాంఛ విద్యార్థులలో తీవ్రంగా ఉన్నదని పేర్కొన్నారు. మెదక్ జిల్లా విద్యార్థి మహాసభ నవంబరులో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

హితాన్ని కాంక్షించి ప్రతివ్యక్తి భూమి సంపత్తిదాన సంపాదనకు పూనుకొని యీ ఉద్యమాన్ని విజయవంతము చేయునని విశ్వసించుచున్నాము.

భూదానయజ్ఞ సమితి

సంయోజకుని విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెం 28

హైదరాబాదు భూదానయజ్ఞసమితి సంయోజకులు శ్రీ తిమ్మెత్తల కేశవరావుగారిట్లు వ్రాస్తున్నారు:

భూదానయజ్ఞమును సఫల మొనర్చుటకు ఆచార్య వినోబా భావేగారు పాదచారులై హైదరాబాదుకు 1955 జనవరిలో వచ్చుచున్నారు. భూదానోద్యమము యిచ్చటి పోచంపల్లి గ్రామములో మొదలగుట జగద్విదితము. ఆరంభంలో యీ ఉద్యమము భూములపంపకానికి కొంతవరకు సహకరించగలదని భావించబడుచుండెడిది. కాని యీ పుడమి సర్వోదయ సిద్ధాంతముల మీద పరస్పర వ్యవస్థలో మార్పు తెచ్చుటకు స్వామిత్వ విసర్జన దృష్టితో కూడుకొనిన శాంతి యత్నమను గాంధేయ మార్గమని విశ్వసించబడుచున్నది. ఇందుకుగాను ప్రారంభ దశలో ప్రతివారిని తమతమకల భూమిసంపత్తిలో ఆరవ భాగమును సమాజపరము చేయుటకు వినోబాజీ కోరుచున్నారు. ఈ కార్యక్రమాన్ని సాధించే అంగ భూతములే భూదాన సంపత్తిదాన యజ్ఞములు. గాంధీజయంతి సందర్భములో యీ కార్యక్రమాన్ని మరుసటగా నడుపుటకు ప్రజలందరిని ప్రార్థించుటకు రాష్ట్ర భూదానసమితి నిశ్చయించింది. భూదానోద్యమము మహా సముద్రము వంటిది. దానికే దీనికి మూలస్తంభాలు. దానమే దీనికి క్రియ. ఈ ఉద్యమము ఆరంభం కాకపోతే జవహర్ గాంధీజీ చూపించిన అహింసాయితమగు నవీన క్రాంతి శాస్త్రము చాలవరకు అడుగు పట్టదేమో! రాజ్య పరిపాలనయంతే సేవా కార్యము అత్యంత ప్రధానమైనదని విశ్వసించవలెను. నిస్వార్థసేవా పరాయణతన, సమాజక్రాంతికిపుట్టుపునాది కాగలదు. భూదానోద్యమము, స్వాతంత్ర్యతంత్రవాతఆర్థికఅసమానత్వంతోలగడం ప్రముఖమైనది. కాబట్టి మొదటనము భూవిప్లవము, భూక్రాంతి సాధించవలసివున్నది. ఇందుకుగాను చాలా సులభమగు మార్గములో మనం పోవుచున్నాము. భూమి గ్రామములలోనే గలదు. భూమిగలవారు లేనివారు అచ్చటనే వున్నారు. నచ్చచెప్పి భూమిని అందరిలో పంచుటయే చేయగల కార్యము. దీనినే గ్రామదానమంటారు. సర్వజనామోదమైనయీపవిత్ర కార్యాచరణకు పార్టీలు, పక్షాలు అక్కరలేదు. సేవాకార్యమునకు పూనుకొన్న ప్రతివ్యక్తి యిందులో పాల్గొనవచ్చును. పాల్గొనవలె! క్రాంతి కొంచెమయినప్పటికీ జీవులలో కలిగినంతసమాప్తి కాదు. అశేష ప్రజానీకం హృదయాంతరాళములనుంది రావల్సివున్నది. ఇట్టి జాతీయతరాన్ని సృష్టించి పెంపొందించగలశక్తి యీ ఉద్యమంలో గలదు. వినోబాజీ వచ్చేవరకు ఒక లక్ష ఎకరముల భూమి పదివేల సంపత్తిదాన పత్రములు సంపాదించి సమర్పించవలెనను సంకల్పము కలదు. మూడువోట్ల ఎకరముల భూమి భూస్వాములు స్వాధీనములోగల ఇచ్చుట ఒక లక్ష ఎకరములు సంపాదించుట పెద్దమాట కాదు. కాబట్టి గాంధిజయంతి సందర్భంలో భూదాతలు, కార్యకర్తలందరు స్థిరసంకల్పముతో యీ కార్యక్రమములో పాల్గొనవలెనని విన్నవించుచున్నాము. భూమి, సంపత్తిదానములకొరకు ఇంటింటికి వెళ్ళడమే మన ముందుగల కార్యక్రమము. వినోబాజీ వచ్చువరకు ఈ కార్యక్రమము సాగుచుండవలెను. పదయాత్రవల్ల సత్ప్రభావము, జీవనములో శుద్ధత మూడిన విశ్వాసము ఉత్పన్నమగుచున్నది. కాబట్టి వినోబాజీ పదయాత్ర చేయుచున్నారు. గ్రామ గ్రామమునకు వెళ్ళడము భూదానసమితికి సంభవముకాదు. పత్రిక వ్యవహారముద్వారా కొందరి సాన్నిధ్యానికి చేరవలెనని తలపెట్టుకొన్నాము. ప్రస్తుతము పదిహేను వేల పెద్ద భూస్వాముల వద్దకు వెళ్ళవలెను. సంకల్పకులకు. వారు తమ భూములోని యేకొంతభాగము దానముగా పంచించినను కొద్ది కాలములో లక్ష యెకరముల కోటా పూర్తికాగలదు. ఈ కార్యము సత్వరమార్గములో సరియగు సమయానికి జరగకపోతే యీ దేశానికి మచ్చువాటిల్లునని వినోబాజీ అనేకసార్లు విన్నవించినారు. మనము స్వతంత్ర దేశంయొక్క పౌరులమని, నాగరికులమని భావించుచున్నట్లో సమాజమునకు మనము ఏమి యివ్వగలిగియుండుటయే ఆలోచనీయాంశముగ వుండవలసి వుండును. మనవద్ద విమగలదు, యెంత సంపాదించితి మనుమాట యెంచుకోదగినదిగా ఉండరాదు. కాబట్టి భావపరివర్తనము సమాజములో కలిగించు మహదుద్దేశ్యములో యీ ఉద్యమము సడంబడుకున్నది. కాబట్టి దేశము యొక్క పదయాత్ర చేయుచున్నారు. గ్రామ గ్రామమునకు వెళ్ళడము భూదానసమితికి సంభవముకాదు. పత్రిక వ్యవహారముద్వారా కొందరి సాన్నిధ్యానికి చేరవలెనని తలపెట్టుకొన్నాము. ప్రస్తుతము పదిహేను వేల పెద్ద భూస్వాముల వద్దకు వెళ్ళవలెను సంకల్పకులకు. వారు తమ భూములోని యేకొంతభాగము దానముగా పంచించినను కొద్ది కాలములో లక్ష యెకరముల కోటా పూర్తికాగలదు. ఈ కార్యము సత్వరమార్గములో సరియగు సమయానికి జరగకపోతే యీ దేశానికి మచ్చువాటిల్లునని వినోబాజీ అనేకసార్లు విన్నవించినారు. మనము స్వతంత్ర దేశంయొక్క పౌరులమని, నాగరికులమని భావించుచున్నట్లో సమాజమునకు మనము ఏమి యివ్వగలిగియుండుటయే ఆలోచనీయాంశముగ వుండవలసి వుండును. మనవద్ద విమగలదు, యెంత సంపాదించితి మనుమాట యెంచుకోదగినదిగా ఉండరాదు. కాబట్టి భావపరివర్తనము సమాజములో కలిగించు మహదుద్దేశ్యములో యీ ఉద్యమము సడంబడుకున్నది. కాబట్టి దేశము యొక్క

ఏడుగురుభారతీయ పారిశ్రామిక ఇన్‌స్ట్రక్టర్లువృత్తివిద్యలో తమ సాంకేతిక శిక్షణను పెంపొందించుకొనే నిమిత్తం అమెరికా వెళ్ళి పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో 12 వారాల కోర్సును పూర్తి చేశారు. వీరికి విశ్వ విద్యాలయ అధికారులు 12 వారాల కోర్సును పూర్తిచేసినట్లు సర్టిఫికెట్లు యివ్వడం ఈ ఫొటోలో కానవస్తుంది.

కమ్యూనిస్టుపై హత్యానేరం

పునః పరిశీలనకు హైకోర్టు తీర్పు

హుయిద్రాబాద్, సెప్టెంబర్ 28

కూచీకేసులో ఒక కమ్యూనిస్టుకు ఉరిశిక్ష విధించబడిన కేసులో ముగ్గురు ముద్దాయిలకు సాక్ష్యులను విచారించి అపైలుకు హైకోర్టుకు రెండుమాసాలలోగా పంపించాలని న్యాయమూర్తి మనోహర ప్రసాద్, న్యాయమూర్తి కమరయ్యంగారలతో కూడినహుయిద్రాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు నల్లగొండ జిల్లా సెషన్స్‌జడ్జికి తీర్పు చేసింది.

ఈ కేసులో పేటరాములు అనే కమ్యూనిస్టుకు ఇరువురిని హత్యచేసినందులకు మరణశిక్ష విధించబడి అపైలు స్వీకరణకు హైకోర్టుకు పంపించబడింది. ముద్దాయి తరఫున తగినంత సాక్ష్యాన్ని క్రిందికోర్టు తీసుకొనలేదని అడ్వొకేటు మనోహర రావు కక్షిదారు అభ్యంతరం తెలిపారు.

నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా యట్టబండ గ్రామంలో 1951 జూలై 13 వ తేదీన జరిగిన మూడు కూలీలలో ముద్దాయి రెండు హత్యలకు బాధ్యుడని క్రిందికోర్టు స్వీకరించినది.

అగ్రరాజ్యాల విదేశ మంత్రుల సమావేశం

న్యూయార్క్, సెప్టెంబరు 28

నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు నిన్న న్యూయార్క్‌హోటలులో ఒక విందులో కలుసుకొన్నారు. వారు రాబోవు జెనీవా సమావేశ కార్యక్రమంపై సంప్రతింపులు జరిపారు.

ఈ సమావేశాన్ని సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీమాలటోవ్‌తో చర్చించడానికి బ్రిటన్, ఫ్రాంస్, అమెరికా విదేశాంగ మంత్రులు మాక్‌మిలన్, పినే, డల్లస్‌లు నిర్ణయించారు.

అఖిలభారత వ్యవసాయ సమావేశం

కాలిపాంగ్, సెప్టెంబరు 28

అఖిలభారత వ్యవసాయ సమావేశం అక్టోబరు 5 వ తేదీన గాంగ్‌టా



ద్విశక్తిగల

మోబిల్‌గ్యాస్

మీకు అధిక ఇంజను శక్తి నిచ్చును!

ఇది ఎగురుచున్న ఎఱ్ఱని గుఱ్ఱపు చిహ్నముగల చోట దొరకుతోంది

స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ (కంపెనీ సభ్యుల దార్యత పరిమితము)

V. 1944

6 వ సంయుక్త వారం

ప్రదీప్‌పాటలు మిమ్ముల ఆకర్షించును.

రామన్ బి. దేశాయ్ వారి

'వామనావతార్'

తా: నిరూపరాయ్, త్రిలోకకపూర్, నర్వూ, బిర్గుప్త, రూప్‌లక్ష్మి, యశోధరఖుట్టు.

ప్రభాత్ హైద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

[Trupix.] జగత్ పిక్చర్స్ విడుదల.

అద్భుత ఘట్టములతో నిండిన చిత్రము,

యన్. సి. ఫిలిమ్స్ వారి

'మస్తకలందర్'

తా॥ షకీల్, మహిపాల్, రమేష్‌ఠాకూర్, నూర్, హెలెన్; నాజ్, తివారి, జానీవాల్కర్.

దర్శకత్వం: కేదార్‌కపూర్. సంగీతము: హన్సరాజ్ భేహల్.

రాయల్ మినర్వా క్రిష్ణ

హైద్రాబాద్. సికింద్రాబాద్. హైద్రాబాద్.

Screen, మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

2 వ మహత్తర వారం.

నారాయన్ అండ్ కం. వారి

'కనవనేకన్‌కండ దైవం'

'పతియేప్రత్యక్ష దైవం'

తా॥ అంజలి- నాగయ్య- లలిత- గణేశన్.

చిత్రా టాకీస్

సికింద్రాబాదు.

Famous రాజశ్రీ రిలీజ్.

8 వ మహత్తర వారం

సాధనా వారి 'సంతానం' (తెలుగు)

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యస్.వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, చలం, అమర్‌నాథ్.

సాగర్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

Cima. ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

ఒక యూనిట్ ప్లాను

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ వివరణ

కరాచీ, సెప్టెంబరు 28

తాను యిరువురు యితర రెడ్‌షర్టు నాయకులతోనూ పేషరుగా విడుదల చేయబడినానని యిటీవలే కరాచీలో గవర్నర్ జనరల్ ఇస్కందర్ మిర్జా మరియు డాక్టర్ ఖాన్ సాహెబుతో కలసి ఒకేయూనిట్ ప్రచారం చట్ట విరుద్ధం అయినదని తేల్చుకోగలనని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నిన్న యు.పి.ఐ. విలేఖరికి తెలియజేశారు. ఒకేయూనిట్ వ్యతిరేక ప్రచారాన్ని ప్రభుత్వం అనుమతించగలదని పాకిస్తాన్ ప్రభుత్వంతరఫున మేజర్ జనరల్ ఇస్కందర్ మిర్జా తమకు తెలియజేసినట్లు చెప్పారు.

రెడ్‌షర్టు నాయకుడు ఒకేయూనిట్ ప్లానుకు వ్యతిరేకతను వెల్లడిస్తూ ఈ ప్లాను తయారుచేసినవారు ప్రజాభిప్రాయాన్ని రూల్ యాదుర్కొనుటకు సిద్ధంగా లేరో తమకు తెలియచ్చునని శేషారి. ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదింపబడిన తరువాతకూడ తాము దాన్ని యెదిరిస్తూనే వుండగలమని, ప్రజాభిప్రాయాన్ని యెదిరిస్తే వచ్చే పరిణామాలు రాగలవని చెప్పారు.

(యు.పి.ఐ.)

సౌరాష్ట్రంలో ఒక మునిసిపాలిటీ రద్దు

రాజకోట, సెప్టెంబరు 28

జలవాడ్ జిల్లాలోని లింబ్డిమునిసిపాలిటీకన కర్తవ్యాలను సక్రమముగా నిర్వహించలేక పోతున్నందున సౌరాష్ట్ర ప్రభుత్వం దాన్ని రద్దుచేసినట్లు తెలుస్తున్నది.

ఇటీవల ఆ మునిసిపాలిటీలో కొందరు సభ్యులు రాజీనామా యివ్వగా సభ్యత్వం బాగా తగ్గిపోయింది.

తుంగభద్ర కాలువ నీటి పంపిణీ

మైసూరు, ఆంధ్ర ప్రతినిధుల చర్చలు

కర్నూలు, సెప్టెంబరు 28

తుంగభద్ర దిగువకాల్వల నీటిని పంచుకొనే ప్రశ్నపై ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల ముఖ్య సెక్రటేరియట్ స్థాయిలో జరిగే రెండు రోజుల చర్చలు నిన్నటితో యిక్కడ సమాప్తమయినవి.

ఈ సమావేశంలో ఉభయ రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు కదిరకర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం లోన్న తాత్కాలిక నిర్ణయాలను చేసినట్లు తెలుస్తున్నది. ఆ నిర్ణయాలు తరువాత అంతిమంగా రూపొందింపబడతాయి.

దిగువ కాలువనీటి పంపిణీపై మైసూరు ప్రతినిధులు కొన్ని సూచనలు చేసినట్లు తెలుస్తున్నది. కాని నిర్ణయాలేవీ తెలియరాలేదు.

బాలికల గైడ్లు

హైద్రాబాద్, సెప్టెంబరు 28

ఈజిప్టులోని ఇండియా హైకమిషనర్ భార్య బేగం అలీయావర్జంగ్ నిన్న హైద్రాబాద్ బాలికల గైడ్ల సమావేశంలో ప్రసంగిస్తూ తాను మొదట గైడుగా చాల విఫలమయినానని కాని తరువాత మంచి లక్షణాలను పెంపొందింపుకొని మంచిగైడుగా రూపొందానని చెప్పినది. తాను గైడ ఉద్యమాన్ని ఎక్కువగా కృషిచేయడం తన భర్తకు ఇష్టంలేకపోయేదని ఆమె అన్నది. ఈ ఉద్యమాన్ని బలపరచవలసిందిగా ఆమె బాలికలకు ఉద్బోధించింది.

గ్రామ వార్తలు

మానుకోటలో విశ్వబ్రాహ్మణ వసతి గృహము

మానుకోట, సెప్టెం 27

స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘమునకు వసతిగృహము లేనందున ఈదినవ ఉదాహరించిన దాతలు సుమారు 330 రూపాయల విలువగల స్థలము కొద్ది రోజులలో ఇప్పించుటకు బాగ్దానాలు చేసిరి. చెన్నోజు అనుర్‌నాథ్, మోతుకూరి వొంకయ్య, బుచ్చయ్య కందుకూరి సుందరయ్య, యెర్రోజు నారాయణ, మామిళ్ళపల్లి బ్రహ్మయ్య, ఆగయ్య, కుమ్మెనపల్లి వెంకట కిష్టయ్య పమ్మి కృష్ణమూర్తి, శ్రీ రా మో జా లక్ష్మీనారాయణ, పుల్లి భాస్కరాచారి గారలు.

భిక్నూరు బేసిక్ శిక్షణ కేంద్రములో సాహిత్య సమావేశం

భిక్నూరు, సెప్టెం 27

ఈనెల 25 తేదీనకయం భిక్నూర్ బేసిక్‌శిక్షణ కేంద్రములో కేంద్రము నూతరించెందెంటు శ్రీ సత్యనారాయణగారి అధ్యక్షతలో సాహిత్య సమావేశమునిరిగింది. ఈ సభకు కేంద్రములో శిక్షణ పొందుతున్న శ్రీతురువ అభ్యర్థులు శిక్షకవర్గము హాజరయినారు. శ్రీ కట్టు గంటల లక్ష్మీనరసింహశాస్త్రి ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ కేంద్రం ప్రాచీన బుషిసంప్రదాయాలకు దేశ సంస్కృతులందలి ఎంతోరక్షణీయంగా ప్రకృతిలో భావపూర్వమైయున్నదన్నారు. ఇక్కడ శిక్షణ పొందుతూ వుండేవ్యక్తులు అనాదిగా వస్తూవున్న భారతీయ సాంస్కృతిక వైజ్ఞానిక తత్వాలను అవగతము చేసుకొని స్వతంత్ర భారతంలో భారతీయ విశిష్ట సాంప్రదాయాలను ప్రచారము చేయుటకుగాను విద్యార్థులలో అందుకనువైన బీజములను ఉపాధ్యాయులయిన వారందరు నాటవలసిందిగా అయనవిజ్ఞప్తి చేశారు. ఆ తరువాత పరాయణం కృష్ణమూర్తిశాస్త్రి ప్రసంగిస్తూ తెలుగు సాహిత్యములోని విశిష్టతను తెలిపి అందరు విద్యార్థులలో మాతృభాషాభిమానాన్ని పెంపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఆతరువాత శ్రీ సి. నారాయణరెడ్డి కేంద్రంవారిగోరికపై 'నాగార్జున సాగరం'లోని కొన్ని ఘట్టాలను దాదాపు ఒక గంటసేపు గానం చేసి సభ్యులను అలరించారు. రెడ్డిగారు కావ్యపఠనానికి పూర్వం ప్రసంగిస్తూ కళ ప్రయోజనమన్వయాత్మకమయినదనీ అందులో సౌందర్యం, రెండవది ఉపదేశం ఈరెండు విధాలైన ప్రయోజనములు, నాగార్జున పర్వత శిల్పంలో అనంతా శిల్పంలో పరిశీలిస్తున్నవనీ అదవలె నాగార్జునవిశ్వవిద్యాలయములోని విద్యార్థులకు మతము, వైజ్ఞానిక ఆనందమునకు సంబంధించిన సంఘర్షణను ప్రస్తావించారు.

సుబ్రహ్మణ్యశర్మగారి వందన సమర్పణతో సభ సమాప్తమయింది.

మంథెన 'టాకా' ఎన్నికలు

మంథెన, సెప్టెం 27

మంథెనతాలూకా వ్యవసాయ సహకార సంఘ ఎన్నికలు సెప్టెంబరు 25వ తేదీన కరీంనగర్ శ్రీసూర్యనారాయణ రావుగారి అధ్యక్షతలో జరిగినవి. 'టాకా' వార్షిక నివేదిక ఆమోదించబడి అకౌంట్ల పరిశీలనకు ఐదుగురు సభ్యులుగల ఆడిటింగు సంఘం నియమితమయింది.

సంఘాలనుండి ఎన్నికైన 8 గురు గాక క్రిందివారుకూడ బోర్డుకు ఎన్నికైనారు. శ్రీ జి. శ్రీరాములు, ఎం.ఎల్.ఏ. అవధాని వకీలు, కె. మహదేవ, ఎస్. సంతయ్య రాజీనామాను ఉపసంహరించుకొనవలసిందిగా శ్రీ కె. పుల్లయ్య కోరబడినారు. ఆయన కార్యదర్శిగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

మానుకోట ఆర్యసమాజమునకు దానం

మానుకోట, సెప్టెం 27

మానుకోట వాస్తవ్యులు శ్రీ అనదుల్లాబేగ్‌గారు 500 గజముల 3 వైపుల గోడలుగల స్థలము ఆర్యప్రతినిధి సభ పేరున బహూకరించిరి. అట్టి స్థలములో శ్రీరామచందర్ శర్మ (మార్వాడి) గారు ఒకగది కట్టించి యిచ్చుటకు బాగ్దానము చేసిరి.

(యూ. వి.)

నల్గొండ వరంగల్ జిల్లాలలో భూసేకరణ

వరంగల్, సెప్టెం 26

గాంధీ జయంతి సందర్భములో భూదాన ఉద్యమాన్ని యుక్తముగా సాగించుటకు నల్లగొండ,వరంగల్లు జిల్లాలలో రెండవ అక్టోబరునుంచి 10వ అక్టోబరువరకు పదయాత్రలు సమాయత్తపరుచుటకు సంకల్పించవలయునది. 21 సెప్టెంబరు తేదీన వరంగల్లుజిల్లా స్వాగత సమితి శ్రీ వద్దిరాజు రాజేశ్వరరావుగారిఅధ్యక్షతన జరిగినది. వివిధ తాలూకాల నుంచి ప్రముఖులు మరియు రాష్ట్ర భూదానసమితిసంయోజకుడు శ్రీ ఉమ్మెత్తల కేశవరావుగారు సమావేశములో పాల్గొన్నారు. ఈ సమావేశములో 5 వేల ఎకరముల భూమి సంపాదించుటకు సంకల్పించబడెను.

వరంగల్ జిల్లాలో భూసేకరణకు యీ క్రింది తాలూకాలలో పదయాత్రలు జరుపబడును.

పాఖాల తాలూకా

శ్రీయుతులు పిపూరు లక్ష్మీరెడ్డి, నుంచువ వెంకటేశ్వరరావు, నాగబల్లయ్య, కందుకూరి వెంకట్రావు నర్సయ్య, కె. కొమురయ్య, కాలరాజు, రుద్రపు బుల్లారెడ్డిగారలు.

మానుకోట

శ్రీయుతులు కటుకూరి వెంకటరెడ్డి, ఉమ్మెత్తల గోపాలరావు, అప్పిరాజయ్యగారలు.

జనగామ

శ్రీ యతిరాజరావుగారు.

వరంగల్

శ్రీయుతులు యస్. రామచారి, పింగి శాస్త్రిరావుగారలు.

పరకాల

శ్రీ సంగిశెట్టి భర్నారెడ్డి

ములుగు

శ్రీ ఉన్నర్సయ్య.

ఇదే విషయముగా నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, మిర్యాలగూడెం, నల్లగొండ తాలూకాలలో పదయాత్రలు, శ్రీయుతులు గాంజీ మాణిక్యరావు నుబ్బారావు మర్రి నారాయణరెడ్డిగార్లచే నడుపుటకు నిశ్చయించబడెను. ఈ యాత్రలలో స్థానిక కాంగ్రెస్ ప్రముఖులు శ్రీ యం. నారాయణరెడ్డి, కంచనపల్లి వెంకటరాంరావుగారు మొదలగువారు పాల్గొనుటకు బాగ్దానము చేసినారు. ఇకపరకే యీ జిల్లాలనుంచి 10 వేలఎకరములభూమి సంపాదించుటకు సంకల్పించబడెను

నిన్న జరిగిన ప్రాంతీయ భూదాన సమితి సమావేశములో గాంధీజయంతి సందర్భములో భూదాన కార్యకర్తలు భూసేకరణయందు శ్రద్ధవహించవలయునని కోరబడినది.

ఖమ్మంలో ఇరువర్గాలమధ్య కొట్లాట

ఖమ్మం, సెప్టెం 27

భద్రాచలములో వర్తకులకు వారి సేవకులకుమధ్య కత వారం జరిగిన కొట్లాటలో అనేక మంది గాయపడినారు. ఈ సమాచారం చేరగనే ఖమ్మం పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొందరు కాన్‌స్టేబిల్స్‌తో కాలు అక్కడికెళ్ళి శాంతి భద్రతల్ని కాపాడినారు.

ఈ కొట్లాట దిరకాలంగా వుంటూ వున్న వివాదాల ఫలితమని తెలుస్తున్నది. అపాంఘీర శక్తులు యిరు పక్షాలను బలపరిచినట్లు తెలుస్తున్నది. చివరకు పరిస్థితి అదుపులో పెట్టబడింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వరంగల్ చేనేత సహకార సంఘ ఎన్నికలు

వరంగల్, సెప్టెం 26

నేడు జరిగిన వరంగల్ చేనేతసంఘ మహాసభలో ఎన్నికలు బాయిదాపేయబడినవి. శ్రీ కనుకు నర్సయ్యగారు అధ్యక్షస్థానమునకు పోటీ చేయుటకు పేరిచ్చినారు. కాని వీరిపైకల అర్బిట్రేషనుతీర్పు వీరు సంఘమునకు యీయవలసియున్న పాతబాకీవల్ల వీరు తిరిగి అధ్యక్షులుగా నిల్చుటకర్హతనిచ్చినట్లు తెలుస్తున్నది. అందుపై వీరు గడువుకోరినారట కావున మహాసభ బాయిదాపేయబడినది. శ్రీ కనుకు నర్సయ్యగారి విషయంలో కందగట్ల రాంనర్సయ్యగారు అనుకభ్యుడు ఆక్షేపించినట్లు తెలుస్తున్నది. (ఓ. వి)

జీర్ణ దేవాలయ ఉద్ధరణ

నిర్మల్, సెప్టెం 25

చారిత్రకప్రసిద్ధమగు నిర్మల (ఆదిలాబాద్ జిల్లా) పట్టణంలో దేవరగోట దేవాలయము విగ్రహం లేకుండా పాడుబడియున్నది. అల్వాల (సికింద్రాబాద్)లోని వెంకటేశ్వరస్వామి నిర్మల వేంకటేశ్వరస్వామియని పిలువబడుచున్నాడు.

1955 జూన్ 1వ తేదీన ఈ దేవాలయ ఉద్ధరణ నమితి కార్యకర్తల సమావేశమై ప్రాకార శిఖర సింహద్వార విగ్రహ ప్రతిష్ఠాపనలు చేయుటకు సంకల్పించియున్నారు.

అందుచే సదాచార హృదయులను ధార్మికులు, దాతలు తమ శక్తివంచన లేకుండా ధనసహాయము చేసి ఆలయ పునరుద్ధరణకు తోడ్పడవలెనని దేవాలయ సమితిఅధ్యక్షుడు సుదర్శన్‌రావు (నిర్మల ఆదిలాబాద్ జిల్లా) దేశపాండ్యాఅను నేను ప్రార్థిస్తున్నాను.

నర్సాపురం ఉన్నతపాఠశాల

నర్సాపురం, సెప్టెంబరు 25

ఉన్నత పాఠశాలాభవన నిర్మాణమునకై నర్సాపురతాలూకాలోవిద్యా కమిటీ ఆధ్వర్యమున శ్రీసుందర్‌రాజు మెడికల్ ఆఫీసర్ అధ్యక్షతలో తాలూకాలోగల సర్వగ్రామీణరైతుల సమావేశము జరిగి, యేకగ్రీవముగా తీర్మానము నామోదించుచు దీని కార్యనిర్వహణమునకై తాలూకా విద్యాకమిటీ యెన్నుకోబడినది.

తీర్మానము: నర్సాపురతాలూకాలో ఉన్నతపాఠశాలాభవనని ర్మాణమునకై తాలూకా గ్రామములలో మాపట్టాలలోగల ఈతచెట్ల హక్కులిలకాన 1364 ఫసలీ (1954-1955) యిచ్చుటకు ఒప్పుకొన్నాము కావున ప్రభుత్వము కోరునదేమన యీ 1364 ఫసలీలో లభించు యీతచెట్లహక్కులికానను ఆబ్కారి శాఖవారి తామీరాత్ శాఖలో జమకరచి భవనము నిర్మించగలరని తీర్మానించుచున్నాము.

ఈతీర్మానముల ప్రతులు శ్రీ శ్రీమిని పట్టర్ ఆబ్కారిగారికిమరియు శ్రీ కలెక్టరుగారు మొదలగునవి తెలియుటకుయు తగుచర్యకైకొనుటకై నివేదింపబడినవి.

ఖమ్మం ఉపాధ్యాయుల సంఘం

ఖమ్మం, సెప్టెం 28

హైద్రాబాద్ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ఖమ్మంజిల్లా శాఖ కార్యవర్గం యిటీవల యిక్కడ సమావేశమై అయా తాలూకాలలో కమిటీలను నిర్వహించడానికై 13గురు ఉపాధ్యాయుల్ని నామినేట్ చేయడానికి నిర్ణయించినది. చేరంపూడిలోని ఒక ఉపాధ్యాయుడు, అతని భార్యపట్ల ఇరువురు పోలీసు కానిస్టేబిల్స్ దౌర్జన్యవర్తనకు కమిటీ విచారం వెలిబుచ్చినది.

గ్రాడ్యుయేట్ మరియు ఇంటర్మీడియట్ అభ్యర్థులకు గ్రేడ్లను నిర్ణయించడంలో మెట్రిక్ ప్రెయిన్డు ఉపాధ్యాయులకు కొన్ని స్థానాల్ని కేటాయించాలని కేంద్రసంఘానికి కమిటీ విజ్ఞప్తి చేసింది.

సరియైన సీనియారిటీ జాబితాలను తయారు చేయవలసిందిగా మరో తీర్మానంలో కమిటీ విద్యాశాఖాధికారుల్ని కోరింది.

సింగరేణి కాలరీ మజ్దూర్ సస్పెన్షన్

కొత్తగూడెం, సెప్టెం 28

నిద్రోహక దర్యలకు పూనుకొన్నందుకుగాను గాజుల పోషం అనే మజ్దూరును సింగరేణి కాలరీల మేనేజ్‌మెంటు సస్పెండు చేసింది.

ఈ మజ్దూర్ యంత్రశాఖ ప్రధాన ఇంజనీర్ సిగ్నల్ తీగల్ని త్రెంచివేసినట్లు తెలుస్తున్నది. ఫలితంగా రైల్లు ఆర్డరు తప్పినది. జాగ్గు వెడుతున్న గొట్టాలు పడిపోయినవి.

ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుచున్నది.

పాదపునకు ఉపయోగించండి.

COALSITE

smokeless fuel

అనిత వేడిమ్చుటకును సంసారములకును, హోటలులకును, కర్మాగారములకును, పువరములకు ధరలకు ఉప్పల్‌రోడ్ హైద్రాబాదు.

CENTRAL LABORATORIES FOR SCIENTIFIC & INDUSTRIAL RESEARCH.

'ఏ' గ్రేడ్ కోల్‌సైట్

కుటుంబములకు మరియు కర్మాగారములకు తగియున్నది.

ఐ. జి: రు. 1- 0-0 కు 9 సేర్లు:

„ 2-15-0 „ 28 „ (¼) హండ్రడ్‌వెయిటు

„ 5-14-0 „ 56 „ (హండ్రడ్‌వెయిటు)

ప్రతిచోట దొరుకును.

తంతి తపాలాల డైరెక్టరు హైద్రాబాదు సర్కిల్.

టెండర్ నోటీసు

హైద్రాబాదులో పి అండ్ టి కాలనీ నిర్మాణం

హైద్రాబాదులో 6 నుంచి 10 ఎకరముల భూమి కొనుటకు హైద్రాబాదు సర్కిల్ తంతి తపాలాల డైరెక్టరుచే సీలు వేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. ఈ భూమి సమమట్టంగా వుండి మురుగు నీటి కాలువ, నీటి సంధరా, సమీపంలో విద్యుచ్ఛక్తి మున్నగు సౌకర్యాలన్నీ కలిగి ఉండవలెను. టెండర్లలో భూమియొక్క పటములతో పాటు అది ఏ ప్రదేశంలో వున్నదీ తెలియపరచవలెను.

భూమి హైద్రాబాదు జిపిఓనుంచి 2 మైళ్ళ వ్యాసార్థపు దూరములోను, సమీపంలోని బస్ స్టాండ్‌కు ఒక ఫర్లాంగు దూరంలోను ఉండిన మంచిది. ఈ భూమి హైద్రాబాదు, సికింద్రాబాదులకు మధ్యగా ఉండవలెను. భూమి విషయంలో ఇతర పేచీలేవీ ఉండకూడదు.

టెండర్లను 10-10-1955 తేదీ సాయంత్రం 3 గంటలకు లోపుగా హైద్రాబాదు నెం. 1 తంతి, తపాలాల డైరెక్టరు ఆఫీసులోని (-భవనముల-) అసిస్టెంటు ఇంజనీర్, శ్రీ డి. కె. టండుల్ వాడీకర్ పేరిట పంపవలెను. పై తేదీదాటిన తరువాత వచ్చు టెండర్లు తీసుకోబడవు తంతి తపాలాల డైరెక్టరుకు, ఏకారణములు తెలుపకుండ ఏ టెండరునైనా ఆమోదించుటకుగానీ, లేక త్రోసిపుచ్చుటకు గాని అధికారం ఉంటుంది.

[సం] డి. కె. టండుల్ వాడీకర్

డైరెక్టర్, పోస్ట్స్ అండ్ టెలిగ్రాఫ్స్ తరఫున,

రేపే తెరవబడు చున్నది.

ఇప్పుడే మీ సీట్లను రిజర్వు చేసుకోండి.

జమ్‌జుమ్ & కమల్

హైద్రాబాదు.

మరియు

ప్లాజా, సికింద్రాబాదు.

అటలసమయములు:- 2-30, 6-0, 9-30 గం॥

ఉచిత ప్రవేశము చెల్లనేదు.

ఇన్సానియత్

జెమినివారి

అమోఘ చిత్రము

రేపే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల.

పాటలు, నృత్యములు, సాహసకృత్యములతోకూడి మిమ్ముల తన్మయులచేయు చిత్రము.

పరిహద రెహమాన్ నృత్యములు:-

సారధి వారి 'రోజులు మారాయి'

(తెలుగు)

తా: జానకి, నాగేశ్వరరావు, రేలంగి, సి యస్. ఆర్.

దర్శకత్వం- తాపి చాణక్య.

సాగర్ హైద్రాబాదు.

ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

సెంట్రల్ రైల్వే
ముఖ్య ప్రకటన

1955 అక్టోబర్ 1 వ తేదీ నుండి అమలులోనికి రానున్న టైమ్ టేబిల్‌లో ఈ క్రింది ముఖ్యమైన మార్పులు చేయబడినవి:-

1 డౌన్ మరియు 2 అప్ పంజాబ్ మెయిల్స్.

1 డౌన్.		2 అప్.
Koll నిం		Koll నిం
16-15 బయలుదేరును.	బొంబాయి విటి	12-10 చేరును.
19-40 చేరును.	ఢిల్లీ.	7-30 బయలుదేరును.

3. డౌన్ మరియు 4 అప్ పశాన్‌కోట్ ఎక్స్‌ప్రెస్సులు.

3 డౌన్.		4 అప్.
Koll నిం		Koll నిం
22-45 బయలు	బొంబాయి వి.టి.	చేరును 6-55
6 20 చేరును.	ఢిల్లీ.	బయలు 21-55

5 డౌన్ మరియు 6 అప్ కలకత్తా మెయిల్స్ (అలహాబాద్ ద్వారా)

5 డౌన్.		6 అప్.
Koll నిం		Koll నిం
20-00 బయలు	బొంబాయి వి. టి.	చేరును 13-15
20-30 చేరును	అలహాబాద్	బయలు 11-50

7 డౌన్ మరియు 8 అప్ కాశీ ఎక్స్‌ప్రెస్సులు.

7 డౌన్		8 అప్
Koll నిం		Koll నిం
6-0 బయలు	బొంబాయి వి. టి.	చేరును 22-40
7-10 చేరును	అలహాబాద్	బయలు 20-05

41 డౌన్ మరియు 42 అప్ కలకత్తా మెయిల్స్ (నాగపూర్ ద్వారా)

41 డౌన్		42 అప్
Koll నిం		Koll నిం
18-15 బయలు	బొంబాయి వి. టి.	చేరును 8-45
9-40 చేరును	నాగపూర్	బయలు 16-40

313 డౌన్ మరియు 314 అప్ నాగపూర్ ఎక్స్‌ప్రెస్సులు

313 డౌన్		314 అప్
Koll నిం		Koll నిం
20-45 బయలు	బొంబాయి వి. టి.	చేరును 8-05
15-15 చేరును	నాగపూర్	బయలు 13-30

9 డౌన్ మరియు 10 అప్ సుబ్రాస్ మెయిల్స్.

9 డౌన్		10 అప్
Koll నిం		Koll నిం
21-50 బయలు	బొంబాయి వి. టి.	చేరును 6-30
14-25 చేరును	రాయ్‌పూర్	బయలు 13-00

11 డౌన్ మరియు 12 అప్ సుబ్రాస్ ఎక్స్‌ప్రెస్సులు.

11 డౌన్		12 అప్
Koll నిం		Koll నిం
14-40 బయలు	బొంబాయి వి. టి.	చేరును 13-55
5-55 చేరును	రాయ్‌పూర్	బయలు 22-05

13 డౌన్ మరియు 14 అప్ బొంబాయి సుబ్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌లు

13 డౌన్		14 అప్
		Koll నిం
[illegible]	బొంబాయి వి. టి.	చేరును 20-00
[illegible]	రాయ్‌పూర్	బయలు 3-30

301 డౌన్ మరియు 302 అప్ దక్కన్ క్వీన్స్.

డౌన్		302 అప్
Koll నిం		Koll నిం
17-10 బయలు	బొంబాయి వి. టి.	చేరును 10-30
20-20 చేరును	పూనా	బయలు 7-25

303 డౌన్ మరియు 304 అప్ పూనా మెయిల్స్.

303 డౌన్		304 అప్
Koll నిం		Koll నిం
17-20 బయలు	బొంబాయి వి. టి.	చేరును 11-45
21-25 చేరును	పూనా	బయలు 7-35

305 డౌన్ మరియు 306 అప్ పూనా అడిషనల్ ఎక్స్‌ప్రెస్సులు

305 డౌన్		306 అప్
Koll నిం		Koll నిం
7-15 బయలు	బొంబాయి వి. టి.	చేరును 19-15
11-15 చేరును	పూనా	బయలు 15-15

307 డౌన్ మరియు 308 అప్ పూనా ఎక్స్‌ప్రెస్సులు.

307 డౌన్		308 అప్
Koll నిం		Koll నిం
8-05 బయలు	బొంబాయి వి. టి.	చేరును 21-25
12-20 చేరును	పూనా	బయలు 17-20

309 డౌన్ మరియు 310 అప్ బొంబాయి పూనా జనతా ఎక్స్‌ప్రెస్సులు.

309 డౌన్		310 అప్
Koll నిం		Koll నిం
15-25 బయలు	బొంబాయి వి. టి.	చేరును 10-10
19-10 చేరును	పూనా	బయలు 6-20

326 అప్ పూనా బొంబాయి పాసింజర్-

		323 అప్
		Koll నిం
	బొంబాయి వి. టి.	చేరును 18-45
	పూనా	బయలు 13-00

357 డౌన్ బొంబాయి ఢిల్లీ పాసింజర్ ప్రస్తుతం పూనా నుండి తిరిగి వచ్చుచున్న దానిని 1955 అక్టోబర్ 1 వ తేదీ నుండి ఢిల్లీ వరకు పొడిగించ బడును.

హాల్టులు:-

ఈ క్రింది అడిషనల్ హాల్టులు నియమింపబడియున్నవి

ట్రయిన్ నెంబరు.	స్టేషనులు.
17 డౌన్/18 అప్ ఢిల్లీ- బుద్రాసు త్రైవీక్లీ జనతా ఎక్స్‌ప్రెస్సులు-	కొండవల్లి పంధుర్న మరియు జుధిర-
307 డౌన్/308 అప్ బొంబాయి- పూనా పూనా- బొంబాయి ఎక్స్‌ప్రెస్సులు	థానా
314 అప్ నాగపూర్ బొంబాయి ఎక్స్‌ప్రెస్	వరంగాన్.
359 డౌన్ భూసావల్ పాసింజర్.	బర్‌ధాచె.
365 డౌన్ భూసావల్ నాగపూర్ పాసింజర్.	కాథ.
562 అప్ మున్నాడ్- కాచిగూడ పాసింజర్.	బ్రాహ్మణవల్లి-
552 అప్ మున్నాడ్- కాచిగూడ పాసింజర్.	లాసూర్-

ఈ క్రింది హాల్టులు తీసివేయబడెను-

314 అప్ నాగపూర్— బొంబాయి ఎక్స్‌ప్రెస్- (నిఫాడ్, కాస్లి, సుకేసి, మరియు ఖేర్‌వాడి-)

కరీంనగర్ చేతివని వారి సమావేశం
పరిశ్రమ అభివృద్ధికి సూచనలు

కరీంనగరం, సెప్టెం 28

కరీంనగరం జిల్లా చేతివనివారల సమావేశం నిన్న ఒక తీర్మానం సహకార ప్రాతిపదికపై పిలిగ్రీ పరిశ్రమను పెంపొందించాలని, నిర్మల్ ఆట వస్తువుల కాన్నుకలకు బూరుసు చెక్కడం ఉచితంగా సరఫరా చేయాలని అఖిల భారత చేనేతల సంఘం కోరింది. పెద్దపరిశ్రమకు అభివృద్ధి పరచవలసిన అవసరాన్ని పేర్కొంటూ సమావేశము తురోతీర్మానం చేసింది. కత్తుల పరిశ్రమ విషయమైకూడ ఒకతీర్మానంచేస్తూ ముడిపదార్థాలను పోడూరు పరిశ్రమకు సరఫరాచేసి మార్కెటింగ్ సదుపాయాలు కలుగజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది-

జిల్లా కార్యాలయాలకు కావలసిన సామగ్రికి వడ్రంగుల సహకార సంఘాలకు ఆర్డర్లుఇచ్చి వడ్రంగులకు పని కల్పించవలసిందిగా ఈ సమావేశం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

ప్రస్తుతంగల డిజైనులను అభివృద్ధి చేయడానికి తక్కువ డిజైన్ నిపుణులను సరఫరాచేయవలసిందిగా ఈసమావేశం అఖిలభారత చేతి పనుల సంఘాన్ని కోరింది.

చేతిపనుల కార్మికులకు సులభంగా అప్పులు లభించేటట్లు పారిశ్రామిక ప్రభుత్వసహాయ చట్టాన్ని ఆమోదించవలసిందిగా కూడా సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. వ్యక్తిగత సెక్యూరిటీపై రు. 2 వేల వరకు అప్పు తీర్చాలని సూచించబడింది.

చేతిపనులు చేసేవారు తమ సాంకేతిక సమర్థతను పెంపొందించుకొని స్వతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేతిపనులకు గౌరవాన్ని తేవడానికిగాను వారిని విదేశాలకు పంపించాలని సమావేశం అఖిలభారత చేతిపనుల సంఘాన్ని కోరింది.

మరో తీర్మానంలో వాణిజ్య పరిశ్రమలశాఖ, రాష్ట్ర చేతిపనుల సలహా సంఘం చేసినకృషికి అభినందనలు తెలిపింది.

ఈ సమావేశంలో శ్రీ ఎస్-ఎల్. శాస్త్రి ఎం-ఎల్-ఏ, వాణిజ్యపరిశ్రమల శాఖ పరియోక్తై రెక్టర్ డా॥ఆర్.వి. రావు గారలు కూడా ప్రసంగించారు. వారు ఈయాత్రయంలో చేతిపనుల పాత్రినుగురించి వివరించారు.

'గాంధి ఆశ్రమము పునరుద్ధరణ'

భువనగిరి, సెప్టెం 27

గాంధి ఆశ్రమం కార్యకర్తలు పి. హన్మంతరావుగారి గృహములో సమావేశమై ఆశ్రమ నిర్మాణ కార్యక్రమము గురించి ఆలోచించిరి. ఈ ఆశ్రమపక్షమున 46 దర్శాలు నడుపబడుచున్నవి. పడికినసూలు గుండీలు తీసుకొని గుండీ 18 03-9 చొప్పున యివ్వబడుచున్నది. ఈ గుండీలతో బట్ట తయారుచేసి ఖాదీభండారు ఏర్పాటు చేయవలెనని ముఖ్యోద్దేశము ప్రజల ఉత్సాహమును చూసి ఇంకా మరి 50 దర్శాలుత్వరలో ఏర్పాటు చేయబడుచున్నవి. పూలు పడుకుట నేర్చుకొనదలచువారు శ్రీ డి. లక్ష్మయ్యగారిని కలువగలరని గాంధీఆశ్రమ సహాయ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

వ్యవసాయ ఉత్పత్తి కొరకు లైసెన్సులు

హైద్రాబాద్, సెప్టెం 28

1950వ సం. హాయిద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ల - నవరణ - చట్టం కింద హైదరాబాదు నగరంలో అమల్లో పెట్టబడింది. కనుక వ్యవసాయోత్పత్తుల వ్యాపారం చేయువారు సదరు చట్టపు 7వ నిబంధన ప్రకారం హిసంగంజ్‌లోని మార్కెటు కమిటీ ఆఫీసు నుండి లైసెన్సులు పొందవలెను.

లైసెన్సులు పొందుటకు ఆఖరు తేదీ 1955 అక్టోబరు 2.

వెండి బంగారు ధరలు

నముద్రాల రాఘులు గారు చంద్రయ్య దుకాణం సిద్దంబర్ బజారు- హైద, టెలిఫోన్ నెం. 4890

హైద్రాబాద్, సెప్టెంబర్ 28

బంగారము-	(మూన) 1తులు	94- 4-0
అశోక చీఫ్		95- 8-0
నవరసు-		61- 8-0
వెండి-	100 తులుకు	165-0-0
చిల్లర	1 తులు	1-10-6

నెహ్రూ జీవితంపై గాంధీజీ ప్రభావం
ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 27

ప్రధాని నెహ్రూ శేకిక్కడ యువజన కన్వీనర్ల సమావేశంలో ప్రసంగిస్తూ మహాత్మాగాంధీ బలమైన మూర్తిత్వం తన జీవితంపై చాలప్రభావాన్ని చేసిందన్నారు. మహాత్మాగాంధీ పదేళ్ళ పెట్టిన సత్యాగ్రహ యంత్రాంగంపై విస్పష్టమైన చిత్రాన్ని కలిగివుండాలని తాను ప్రయత్నించానని ఆయన కోరికపైనే నాయకత్వానికి తాను అంగీకరించానని శ్రీ నెహ్రూ అన్నారు:

మనపని తాను ఏమి చేయాలో సరిగా అవగాహన చేసుకొని తన విధముగా పనిచేసి విజయాన్ని సాధించడానికి తనబలాన్ని పేర్కొనుచూనాలని ఆయనన్నారు.

అఖిల భారత చేతి పరిశ్రమల సప్తాహం

హైద్రాబాద్, సెప్టెం 28

చేతివనివారలసమస్యలను పరిశీలించి వారి పరిశ్రమల అభివృద్ధికై సమష్టిగా చర్యలు గైకొను ఉద్దేశంతో అఖిల భారత చేతిపరిశ్రమల సప్తాహం శాలంలో 1955 సెప్టెంబరు 29, 30 తేదీలలో హాయిద్రాబాదు నగరంలో చేతి పని వారల మహాసభ ఒకటి ఏర్పాటుచేయబడుతున్నది. దీనికి వాణిజ్య పరిశ్రమల ఆర్థికశాఖామంత్రి శ్రీ వినాయకరావు కోరాట్కార్ విద్యాలంకార్ అధ్యక్షత వహిస్తారు.

వాణిజ్య పరిశ్రమలశాఖ వారు బీహరు, పరంగల్, కరీంనగర్, కొల్లాపూర్ ఔరంగాబాదులలో జిల్లా చేతి పనివారల మహాసభలు కూడా ఏర్పాటు చేశారు.

చేతిపరిశ్రమల సప్తాహంలో చేతి పనివారల మహాసభ ఒక ముఖ్యమైన కార్యక్రమముగా ఉన్నది. చేతి పనివారలు స్వయంగా తమ విలువైన అభిప్రాయాలుఇచ్చి సూచనలు చేస్తారని ఆశించబడుతున్నది. హాయిద్రాబాదు ప్రభుత్వ ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణారావు సెప్టెంబరు 30 వ తేదీ ఉదయం యీ మహాసభలో ప్రసంగిస్తారు.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

శుక్రవారం, సెప్టెంబర్ 30

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె. వా, 7-15 వీణ, 7-45 అమీర్ ఉల్లాఖాన్ జి ఘుజల్, గీత్, 8-00 అం.వా, 8-15 హిం.వా, 8-30 సుశీలానరసింహండయ్య: ఖయాల్, దృత్, 9-00 *ప్రసార సమాప్తి-

మ॥ 12-30 *భక్తిగీతాలు (భక్తి), 12-50 మ.వా, 1-00 మహిళా సమాజము, కర్ణిక సంభాషణలు: సుభద్ర, ఉలూపి రూపకము, ఇస్త్రీ పని, ఎండబేయుట, ఇస్త్రీ చేయుట, మడత పెట్టుట, జాగ్రత్త పెట్టుట ప్రసంగము వంటకములు, గీతావళి, 1-45 నాద స్వరం (భక్తి), 1-50 తె.వా, 2-00 *ప్రసారసమాప్తి

3.45 పాఠశాలలకు చరిత్రకథాలు: సారస్వతము ప్రసంగము, జపిలో నాటకాలు: సూర్‌దాస్ నాటిక, 4-15 ప్రసార సమాప్తి-

సా॥ 5.30 *సుశీలానరసింహండయ్య: తుమ్రీ, 5-45 యు.ఎన్. రఘునాథ రావు: వేణువు, 6-00 మ రాటీలో కార్యక్రమం, 6.30 తుమ్రీ (భక్తి), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామ సీమ జానపద గీతాలు, 7-00 తె.వా. 7-15 గ్రామసీమ వ్యవసాయ, పశు ఆరోగ్య విషయములపై శ్రోతలప్రశ్నలకు జవాబులు, వార్తలు, అభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము. 7-45 క.వా, 8-00 మద్రాస్ వలె, 9 00 ఆం.వా, 9-15 ఉ వా, 9-30 న.ళ్ సంగీత్ (ఎ.గ), 9-50 ప్రాజక్టు రూపొందినది (మద్రాసునుండి రికార్డు), 10-30 *ప్రసారసమాప్తి.

పోలీసు ఉద్యోగుల అరెస్టు

సిక్కుపైదీ హత్య సందర్భంలో

అహ్మదాబాద్, సెప్టెం 27

ఒక సిక్కుఖైదీహత్య కేసులో పోలీసు ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, ఇరువురు హెడ్ కాన్‌స్టేబిల్స్ ఐదుగురు కాన్‌స్టేబిల్స్ అరెస్టు చేయబడినారు. దీనితో ఈ సందర్భంలో అరెస్టయిన వారి సంఖ్య 24కు పెరిగింది.

పోలీసు అధికారులు ఈ 24 మందిపైనా చార్జిషీటులను దాఖలుచేశారు. మైనేని అనే ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేయబడినారు.

ఒక సిక్కు ఖైదీ కలుపూర్ పోలీసు స్టేషన్‌లో చనిపోయిన సందర్భంలో ఈ అరెస్టులు జరిగినవి.

ఎం. బి. ప్రణాళికకు రు. 70 కోట్లు
ప్లానింగ్ కమీషన్ మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెం 28

ముఖ్యభారత్ రాష్ట్ర ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ప్లానింగ్ కమీషన్ యివ్వటానికి రు. 70 కోట్లను నిర్ణయించినట్లు కమీషన్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి శ్రీ కాకత్కర్ జైన్ తేదీ వెల్లడించారు.

శ్రీ జైన్ రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ అధ్యక్షుడు శ్రీ ఫజలీన్ నేడు కలిశారు. కాని ఆయనతో జరిపిన చర్చల వివరాలను తెలుపలేదు.

గాడ్రె గురూజీ
వినోబాజీని కలువడానికి ప్రయాణం

పూనా, సెప్టెం 23

పూనానుండి నిన్నఇక్కడకువచ్చిన గాడ్రె గురూజీ ఒరిస్సాలోని కొరాపూర్ జిల్లా నుణపూర్‌కు బయల్దేరారు. గోవానగుణ్యపై ఆయన ఆచార్య వినోబాజీతో చర్చ జరుపుతారు.

ఇప్పుడే తాను గోవాలో జరిగిన సంఘటనలపై ఏమీ చెప్పనని, ఆచార్య భావేనుండి సందేశాన్ని పొందగోరుతున్నానని ఆయన విలేఖరులకు చెప్పారు.

వాడేయ్యవ్యాపారులు
గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్దారు రోల్లు)

హాయిద్రాబాద్ 23-9-55

120 శేర్లు కల్లా ఒక్కంటికి

జొన్నబియ్యం	38-0-0	40-8-0
సెంబర్లు	40-12-0	43-0-0
సాంబర్లు	46-0-0	51-0-0
వరంగల్ సాంబర్లు	52-0-0	54 0-0
నూకలు	25-0-0	29-0-0
గోధుమబియ్యం	34-0-0	34-8-0
కందులు పెద్దవి	35-6-0	37-8-0
పిసుములు కొత్తవి	32-0-0	34-8 0
లంకలు	26-8-0	28-0-0
సెనగలు	25-0-0	29-8-0
బెల్లం	22-0-0	34-0-0
తెల్లజొన్నలు	22-0-0	24-8-0
ఉరవకాయలు	100-0-0	135-0-0
పసుపు	180-0-0	208-0-0
పెసుళ్ళు	28-0-0	18-8 0
ఉల్లిగడ్డ కొత్తది	10-0-0	14-0-0
ఉల్లిగడ్డ పాతది	24-0-0	27-0-0
దింతవండు	23-0-0	31-8-0
కుళుములు	26-0-0	27-0-0
తెల్లతువ్వులు	60-0-0	70-0-0
ఇలాతివలుకచిన్నది (నం॥ 1 కి)		36-0-0
బోధనశక్కరి (నం॥ 1 కి)		87-8-0
ఆముదాలు		32-8-0
పెద్దకండిచ్చు	46 0-0	47-0-0
చిన్న కండిచ్చు		44-0-0
శనగపప్పు	32-0-0	37-0 0
పెసరపప్పు	41-0-0	45-0-0
మినుపప్పు		55-0-0
లంకపిండి		33-0-0

16 శేర్లు మణుగు

ధనియాలు	10-0-0	11-8-0
కోడు	4-8-0	6-0-0

12 శేర్లు మణుగు

అల్లం	3-0-0	3-8-0
యెల్లిగడ్డ	2-8-0	4-0-0
పసుర్కూనె	10-0-0	10-2-0

40 శేర్లు మణుగు

నెయ్యి	95-0-0	115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవనుకూలం వంటవచ్చును తెప్పించుకోవచ్చును:

రాష్ట్రాల పునర్నిర్మాణం
శ్రీ శరణ్‌గౌడ ప్రకటన

హాయిద్రాబాద్, సెప్టెం 28

హాయిద్రాబాద్ కర్ణాటక ప్రముఖుడు శ్రీ శరణ్ గౌడ ఎం-ఎల్-ఏ, నేడొక ప్రకటనచేస్తూ ప్రతిపాదితకర్ణాటక రాష్ట్రంలో కొన్నికన్నడ ప్రాంతాలను మిగతాయించే సంకల్పాన్ని విమర్శించారు.

హాయిద్రాబాద్ కన్నడ ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్రంలోను, బళ్ళారిని ఆంధ్రలోను చేర్చడానికి రాష్ట్రాల పునర్నిర్మాణశాసన నిపాదన చేస్తుందనే వదంతులపై ఆయన ఈ ప్రకటన చేశారు.

విశ్వరాజ్యసమితి విలేఖరుల సంఘం

న్యూయార్క్, సెప్టెం 23

"హిందూ" (మద్రాసు) విలేఖరి కృష్ణమూర్తి బంగారుపై విశ్వరాజ్య సమితి విలేఖరుల సంఘ కార్యవర్గానికి ఎన్నుకోబడిరి.

మరి 9 మందికూడ కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

విదేశాలకు సిల్కు వస్త్రముల ఎగుమతి

హాయిద్రాబాద్, సెప్టెంబరు 28

భారతదేశంలో సిల్కువ్యాపారస్థులకు ఉస్సార్ సిల్కు వస్త్రములకూ తరగతి, నమూనా వివరం మొదలగు వివరములు తెలుపు సర్టిఫికెట్ లేనట్టి సందర్భములలో ఎగుమతిచేయబడిన సిల్కువస్త్రములకు విదేశాలలో గమ్యస్థానపద్దక్లియరెన్సుచేసే విషయమై కొన్ని ఇబ్బందులు కలుగుచున్నవి. ఈఇబ్బందులను వెంటనే తొలగించే ఉద్దేశంతో భారతప్రభుత్వంవారు సర్టిఫికేట్ పద్ధతిని ఒక దానిని ప్రవేశపెట్టుటకు నిర్ణయించినారు. ఈపద్ధతి ఈక్రిందివిధంగా ఉంటుంది. సిల్కు వస్త్రములను ముఖ్యంగా ఉస్సార్ వస్త్రములతో ఎగుమతిచేయువారు సిల్కు తాము విదేశములకు ఎగుమతిచేయుచున్న సిల్కు వస్త్రముల నమూనాలను అవసరమైన వివరములతో నమూనా, బొంబాయిలోని ఇల్లాసు ఎస్టేటు, విట్టెట్ రోడ్‌లో హరార్‌వాలా బిల్డింగులో ఫెర్స్టైల్ కమీషనరు ఆఫీసులో ఉన్న కేంద్ర సిల్కుసంఘంయొక్క కార్యదర్శికి పంపవలెను. ఈసంఘంవారు నమూనాలను పరీక్షచేసి, వాటి తత్వము, ఇతర వివరములను సర్టిఫైచేస్తూ ఒక ముద్రవేసి అందుకునంబంధించినపార్టీల వారికి పంపిస్తుంది. ఇది అందిన తరువాత, వ్యాపారస్థులు, సిల్కు వస్త్రములను ఎగుమతిచేయవచ్చును.

హిందూ వారసత్వపు బిల్లు
పార్లమెంటు నవంబరు సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెం 27

లోకసభ, రాజ్యసభలు బాయిదా పడేయుందు లాంఛనప్రాయంగా ప్రతిపాదించబడ్డల హిందూవారసత్వపు బిల్లుపై చర్చ నవంబరు సమావేశంలో జరుగుతుంది.

ప్రస్తుత సమావేశపు మిగిలినరూపాలోజులలోనూ చర్చించబడి ఆమోదించబడే బిల్లులు కంపెనీలు బిల్లు, పారిశ్రామిక వివాదాలు. బ్యాంకింగ్ కంపెనీల నిర్ణయబిల్లు అహమదుల పోటీబిల్లు, అప్రోప్రియేషన్ బిల్లు వార్షిక అకౌంటెంట్సుబిల్లు, ఇవి, గాక సభ అఖిలభారత ఉద్యోగాల నియమాలను కూడ చర్చిస్తుంది.

ప్రపంచప్రజల అసమాన స్థితి
ఉద్రిక్తతకు కారణమని శ్రీ కూపర్

బొంబాయి, సెప్టెం 27

ఇండియాలోని అమెరికా రాయబారి జాన్ సెల్వన్‌కూపర్ ప్రపంచశాంతి విషయమై అమెరికా విధానాన్నిగురించి శేకిక్కడ ఇండో-అమెరికా సమితి సమావేశంలో ప్రసంగిస్తూ ప్రపంచప్రజల అసమానత్వ పరిస్థితులు ప్రపంచంలో భయంకరమైన ఉద్రిక్తతను కలిగించినవని అన్నారు.

విలేఖరులకు సూచన

వార్తలు పంపువారు "సంపాదకులు గోలకొండ పత్రిక" అనివ్రాయక కార్యాలయోద్యోగుల పేర్లతో పంపుచుండుట చాల దినములనుండి గమనించుచున్నాము. ముందు నుండి సంపాదకులు గోలకొండ పత్రిక అను చిరునామకు మాత్రము వార్తలు పంపగలరు. మా కార్యాలయ వ్యక్తులపేరుపంపవలదనికోరుచున్నాము. ఆఫీసుకు సంబంధించిన వ్యవహారములకు ఉత్తర ప్రత్యుత్తరములు మేనేజరు పేర జరుపగలరు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

ప్రకటన

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలో మా చక్కర అమ్మకానికి 1955 అక్టోబరు 1 వ తేదీ నుండి ప్రస్తుతం ఉన్న విక్రయదారుల స్థానంలో క్రొత్త వ్యాపారుల్ని నియమిస్తున్నామని యిందు మూలముగా ప్రకటిస్తున్నాము. రు. 500/ రొక్కం డిపాజిట్‌తో దీనికొరకు దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నాము. వ్యాపారులకు మా గోదాములనుండి ప్రస్తుతం అమలులోనున్న ధరలకు రొక్కం తీసుకొని చక్కర సరఫరా చేస్తాము. వారు ఒకే సారి 90 బస్తాలకు తక్కువ కాకుండా 300 బస్తాలకు ఎక్కువ కాకుండా చక్కర తీసుకొనవచ్చును. వ్యాపారులకు యింతకు ముందే జారీచేయబడినది లేక వారి వద్ద నిల్వ గల చక్కర ధరల మార్పులకు కంపెనీ బాధ్యత వహించదు. ఈ క్రింది రీతిలో వ్యాపారులకు డిస్కౌంటు యివ్వబడును.

1. నెలకు 200 బస్తాలకు తక్కువ తీసుకొనేవారికి	ఏమీలేదు.
2. నెలకు 200 నుండి 499 బస్తాలను తీసుకొనేవారికి	0—3-0
3. నెలకు 500 నుండి 990 బస్తాలను తీసుకొనేవారికి	0-4-0
4. నెలకు 1000 నుండి 1499 బస్తాలను తీసుకొనేవారికి	0-5-0
5. నెలకు 1500 బస్తాలకు పైగా తీసుకొనేవారికి	0—6-0

వ్యాపారులనుండి దరఖాస్తులు 1955 అక్టోబరు 1 వ తేదీలోగా మాకు చేరాలి.

ఆబిడ్‌రోడ్ మేనేజింగ్ ఏజంటు
హైద్రాబాదు-స. నిజాంచక్కర ఫ్యాక్టరి లిమిటెడ్.

9 వ మహత్తర వారము

ఇంపైన సంగీతము సొంపైన నృత్యములతోనిండిన అద్భుత చిత్రము.

ఫిలిమ్‌స్థాన్ వారి

"మునీంజీ"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరువరాయ్, ప్రాణ్. దర్శకత్వం: సుబోధ్ ముఖర్జి. సంగీతం: యస్. డి. బర్మన్.

అశోక్. పుట్లీబావులి, హైద్రాబాద్.
Trupix

కొలదిప్రతులే యున్నవి.

"ఆకలి" అనువల

శ్రీ భవానీ భట్టాచార్యచే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెని హంగర్స్" ను నవలకు అనువాదము. దీనిలో బంగదేశపు కరువు విషయములు చక్కగా వర్ణింపబడినవి.

నగదు ధర ఒకరూపాయికే వర్తకులకు మంచి కమీషన్ యివ్వబడును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

అమ్మకమునకు

1. సెకండ్ హ్యాండ్ ఎవరి వేయింగు మిషన్ 1/2 టన్ను.
2. ,, కార్డుబోర్డు కట్టింగు మిషన్.
3. ,, ఇంగ్లీషు కేసులు.
4. ,, వివిధ సైజుల ఛెన్సులు.

ధరలు సొంతముగా విచారించి పరిష్కరించుకొనవచ్చును,

మేనేజరు
గోలకొండ పత్రిక.

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.